జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 240 | హైదరాబాద్, జూన్ 20 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## అగ్నిపథ్‌పై... తగ్గేదేలే...

### స్పష్టం చేసిన కేంద్రం

- నిరసనలపై అసంతృప్తి
- నియామక ప్రక్రియ తేదీలను ప్రకటించిన త్రివిధ దళాలు



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం త్రివిధ దళాల ఉన్నతాధికారులు అగ్నిపథ్ స్కీమ్‌పై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన సంస్థలే విద్యార్థులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అయితే, ఆందోళనలో పాల్గొని ఎఫ్ఐఆర్ నమోదైన యువకులను.. ఎట్టి పరిస్థితుల్లో సైన్యం తీసుకోబోమని స్పష్టం చేశారు. భారత ఆర్మీ పునాదులు క్రమశిక్షణ నుంచే ఏర్పడ్డాయని, ఆస్తుల విధ్వంసానికి తావు లేదని, ప్రతి అభ్యర్థి నిరసనల్లో పాల్గొనలేదని ధ్రువపత్రం సమర్పించాలి ఉంటుందని, అది లేకుంటే ఎవరినీ చేర్చుకునేది లేదన్నారు. విధ్వంసానికి పాల్పడలేదని ఎన్‌రోల్‌మెంట్‌లో రాతపూర్వకంగా పేర్కొనాలని, ఆ తర్వాత పోలీసుల ద్వారా వెరిఫికేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగంలో చేరిన అగ్నివీర్ ప్రాణాలు కోల్పోతే రూ.కోటి పరిహారం ఇవ్వనున్నట్లు రక్షణ శాఖ సైనిక వ్యవహారాల విభాగం కార్యదర్శి లెఫ్టినెంట్ జనరల్ అనిల్ పురి తెలిపారు. సియాచిన్ వంటి పలు ప్రాంతాల్లో పనిచేసే అగ్నివీరులకు.. సాధారణ సైనికులతో సమానంగా అలవెన్సులు లభిస్తాయని చెప్పారు. సర్వీస్ విషయంలో ఎలాంటి వివక్ష ఉండబోదన్నారు. ఈ సంస్కరణ ద్వారా యువత, అనుభవజ్ఞుల కలయికతో కూడిన ఆర్మీని సిద్ధం చేయాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. సైన్యం సగటు వయసు పెరుగుతుండడం ఆందోళనకర మైన అంశమన్నారు. కార్గిల్ రివ్యూ కమిటీ సైతం దీనిపై ప్రస్తావించిందని గుర్తు చేశారు. ఈ సంస్కరణ (మిగతా 2లో..)

## జూలై 3న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మోడీ సభ



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:: రాష్ట్ర రాజకీయాలలో గత కొంత కాలంగా దూకుడుతో వెళ్తున్న బీజేపీ ఇటీవల కొద్ది రోజులుగా రాష్ట్రంలో జరిగిన పరిణామాలతో ఎదురీతను ఎదుర్కొంటోంది. తిరిగిలేని శక్తిగా ఎదుగుతున్న బీజేపీని అడ్డుకునేందుకు అధికార టీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచడంతో కొంత ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. ఇదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాల ద్వారా ఎదురవుతున్న సవాళ్ళన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టడంతో పాటు తెలంగాణపై జాతీయ పార్టీ వైఖరిని మరింత తేటతెల్లం చేయించేందుకు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు హైటెక్స్ వేదికగా జూలై 2, 3 తేదీలలో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలను తమకు పూర్తి అనుకూలంగా మలచుకునేందుకు పార్టీ రాష్ట్ర నేతలు సన్నద్ధమయ్యారు. జాతీయ కార్యవర్గ సమావేశాల ముగింపు రోజున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగసభను ఏర్పాటు చేయాలని సంకల్పించిన కమలనాథులు సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. బండి సంజయ్ రెండవ విడత పాదయాత్ర ముగింపు సందర్భంగా తుక్కుగూడలో ఏర్పాటు చేసిన సభ సక్సెస్‌తో శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. తాజాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించనున్న పరేడ్ గ్రౌండ్ సభకు అంతకు రెండు మూడింతల రెట్టింపు జన సమీకరణ జరిపి ప్రత్యర్థి పార్టీలకు గట్టి సవాల్ విసరాలని రాష్ట్ర నాయకత్వం పని చేస్తోంది. ప్రధాని సభకు కనీసం 10 లక్షల మందిని తరలించాలని నిర్ణయించిన నాయకత్వం నియోజకవర్గాల వారిగా ఇంచార్జీలను (మిగతా 2లో..)

## తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉజ్జల్ భుయాన్..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉజ్జల్ భుయాన్ నియామకమయ్యారు. గత నెలలో సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది.. కాగా, రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదివారం కేంద్రం కూడా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో ప్రస్తుతం హైకోర్టు సీజేగా కొనసాగుతున్న సతీశ్ చంద్ర శర్మ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు సీజేగా నియామకమైన ఉజ్జల్ భుయాన్ ప్రస్తుతం తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలోనే సేవలందిస్తున్నారు. సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు మేరకు జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సీజేగా పదోన్నతి లభించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్ 1964, ఆగస్ట్ 2న గువాహటిలో జన్మించారు. గువాహటిలోని డాన్‌బాస్కో స్కూల్‌లో చదువుకున్నారు. స్థానిక ప్రభుత్వ న్యాయకళాశాల నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. ఆయన గువాహటి హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2010లో గువాహటి హైకోర్టు సీనియర్ న్యాయవాదిగా చేరారు. 2011లో అసోం అదనపు ఏజీగా, అదే సంవత్సరం అక్టోబర్‌లో గువాహటి హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా కూడా నియామకమయ్యారు. 2019లో బొంబాయి హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఆ తర్వాత 2021 అక్టోబర్ 22న తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు.

## 'పీఎస్‌యూ'లు తిరిగి ప్రారంభించండి..

### లేదంటే మా భూములు మాకివ్వండి: కేంద్రానికి కేటీఆర్ లేఖ



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల(పీఎస్‌యూల) అమ్మకం విషయంలో కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను అపహాస్యం చేసేలా ఉందని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణలోని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం నిర్మలకు కేటీఆర్ ఒక బహిరంగ లేఖ రాశారు. దేశ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కహానీలు చెబుతున్న మోడీ ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులను అమ్ముకునే పనిలో మాత్రం బిజీగా ఉందని విమర్శించారు. దేశాభివృద్ధి , ప్రజల ఆత్మగౌరవానికి ఒకప్పుడు చిహ్నంలా నిలిచిన ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తెగనమ్ముతోందని కేటీఆర్ మండిపడ్డారు తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన ఎన్నో రాజ్యాంగబద్ధ హామీల అమలునుపట్టించుకోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరించే పేరుతో వాటి ఆస్తులను అమ్మేందుకు ప్రయత్నిస్తోందన్నారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను అమ్మాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తమపార్టీతో పాటు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని కేటీఆర్ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణలో వ్యాపార వాణిజ్య పారిశ్రామిక అనుకూల వాతావరణం (మిగతా 3లో..)



## అరెస్టైన వారంతా తెలంగాణ వాళ్లే: రైల్వే ఎస్పీ అనురాధ


హైదరాబాద్: సికింద్రాబాద్ అల్లర్లపై రైల్వే ఎస్పీ అనురాధ స్పందించారు. ఆదివారం అనురాధ మీడియాతో మాట్లాడుతూ పోలీసులు సంయమనం పాటించారని తెలిపారు. (మిగతా 2లో..)

## శాంతియుతంగా నిరసనలు తెలపండి..: ప్రియాంక గాంధీ




న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగులు తమ నిరసనలు ఆపవద్దని, కానీ శాంతియుతంగా కొనసాగించి, ప్రభుత్వాన్ని కూల్చాలని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. అగ్నిపథ్ పథకం సైన్యాన్ని అంతం చేస్తుందని ఆరోపించారు. ఈ స్కీమ్ దేశయువతను చంపేస్తుంది. సైన్యాన్ని అంతం చేస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం చూడండి. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, అహింసాయుత పద్ధతుల్లో ప్రభుత్వాన్ని పడగొట్టండి. మీ లక్ష్యం దేశానికి నిజమైన ప్రభుత్వాన్ని తీసుకురావాలి. దేశ ఆస్తులను పరిరక్షించండి. నిరసనలు శాంతియుతంగా చేయాలని, ఆపొద్దని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మీ హక్కు, ఇది మీ దేశం, మీ దేశాన్ని పరిరక్షించుకునే బాధ్యత మీకు ఉంది. ప్రతి కాంగ్రెస్ నేత, కార్యకర్త మీతో ఉంటారు" అని ఓ వీడియో సందేశంలో ప్రియాంక అన్నారు.

## రష్యా దూకుడు.. కీవ్ విలవిల



కీవ్,ప్రజాపాలన ప్రతినిధి:డోన్‌బాస్ రీజియన్‌లో దూసుకుపోతున్న రష్యా ఆదివారంనాడు మరింత దూకుడుగా వ్యవహరించింది. తూర్పు ఉక్రెయిన్‌లోని అనేక ప్రాంతాల్లో క్షిపణులు, రాకెట్లతో విరుచుకుపడింది. పుతిన్ సేనల ముప్పేట దాడులతో ఉక్రెయిన్ విలవిలలాడింది. భారీగా నష్టపోయింది. ఉక్రెయిన్‌లోని నాల్గవ అతిపెద్ద పట్టణం ద్నిప్రోకు సమీపంలోని సైనిక స్థావరంలో రక్షణశాఖకు చెందిన అధికారులు సమావేశమైన సమయంలో కాలిబర్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడుల్లో 50మంది మరణించారని, వీరిలో పెద్ద సంఖ్యలో సైనిక జనరల్స్, రక్షణశాఖ ఉన్నతాధికారులు ఉన్నారని రష్యా రక్షణశాఖ అధికార ప్రతినిధి ఇగోర్ కొనషెన్‌కోవ్ ప్రకటించారు. అలాగే ఖార్కీవ్‌లోని ఉక్రెయిన్ దళాలపై ఇస్కందర్ క్షిపణులతో దాడులు చేశామని, అక్కడి మున్సిపల్ భవనం (మిగతా 2లో..)



# వల్లూరి పౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంటల్ క్రైమేట్ అవార్డ్



ఇబ్రహీంపట్నం జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి :ప్రపంచ పర్యావరణ పరిరక్షణ అంశంపై ఆదివారం మధ్యాహ్నం,హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రంగాలలో నిష్ణాతులైన ప్రతిభావంతులను గుర్తించి గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ క్లైమేట్ అవార్డు-2022 ను(ప్రపంచ పర్యావరణ పరిరక్షణ పురస్కారం) ప్రదానం చేస్తునట్లు ఆ సంస్థ చైర్మన్ వి.ఆర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సాహిత్య రంగానికి చెందిన రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం,నానక్ నగర్ గ్రామనివాసి, జడ్పీఎచ్చెస్ మేడిపల్లి నక్కర్త పాఠశాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయులు, జోగు కృష్ణయ్య పర్యావరణ పరిరక్షణ కోసం తనదైన శైలిలో కవితలు,గేయాలు రాస్తూ సమాజానికి సేవలు అందిస్తున్నందుకుగాను సగౌరవంగా అభినందిస్తూ,శాలువా మెమెంటోతో సత్కరిస్తూ పర్యావరణ పరిరక్షణ పురస్కారాన్ని మాజీ న్యాయమూర్తి మధుసూదన్ , సరస్వతి ఉపాసకులు .దైవజ్ఞ శర్మ , చిత్ర నిర్మాత డా.చౌదరి, మంజూల, మరియు వి.ఆర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు: ఆర్టిస్ట్ బ్రహ్మయ్య, పద్మిని,హీరో కిరణ్, శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు మరియు భాషాభిమానులు పంతులును ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. పురస్కార గ్రహీత శ్రీ.జోగు కృష్ణయ్య ఆనందం వ్యక్తం చేస్తూ,ఈ అవార్డుతో ప్రకృతి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నా కలానికి, గళానికి మరింత బాధ్యత పెరిగిందని విలేకరులకు తెలిపారు.తమ ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తెచ్చిన ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మధిర రూరల్ జూన్19 ప్రజా పాలన ప్రతినిధి :మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ అధ్యక్షురాలు మెండెం లలిత అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఉడుముల విజయభాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు అదేవిధంగా సమావేశానికి హాజరయ్యే మండల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

## అగ్నిపథ్‌పై తగ్గేదేలే..

(మొదటి పేజీ తరువాయి)

చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉందన్నారు.

వైమానిక దళంలో జూన్ 24.. ఆర్మీలో జూలై ఒకటి నుంచి నియామక ప్రక్రియ

భారత వైమానిక దళంలో అగ్నిపథ్ స్కీమ్ కింద మొదటి బ్యాచ్‌లో అగ్నివీర్‌ల నియామక ప్రక్రియ జూన్ 24 నుంచి ప్రారంభమవుతుందని ఎయిర్ మార్షల్ వీకే ఝా తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని, నెల రోజుల తర్వాత జూలై 24న ఫేజ్-1 కింద ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ నాటికి తొలి బ్యాచ్‌నలు చేరుకుంటామని, డిసెంబర్ 30 నాటికి శిక్షణ మొదలుపెట్టనున్నట్లు వివరించారు.మరో వైపు ఈ నెల 25 నుంచి నేవీ అగ్నివీర్‌ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేస్తుందని నేవీ వైస్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి తెలిపారు. నెల రోజుల్లో నియామక ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొదటి అగ్నివీర్ బ్యాచ్ నవంబర్ 21 నాటికి తమ తమ శిక్షణా శిబిరాలకు చేరుకుంటాయన్నారు. అగ్నివీర్‌ల నియామకానికి ఆర్మీ జూలై 1న నోటిఫికేషన్ జారీ చేయనున్నది. ఆ తర్వాత రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ప్రారంభం కానున్నది. డిసెంబర్ మొదటి వారానికల్లా ఆర్మీలో 25వేల మందిని రిక్రూట్ చేయనున్నారు. ఫిబ్రవరి 2023 నాటికి ఆర్మీలో రెండ్ బ్యాచ్‌ను నియామక ప్రక్రియను పూర్తి కానున్నది.

## అరెస్టైన వారంతా తెలంగాణ వాళ్లే: రైల్వే ఎస్పీ అనురాధ

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన హద్దులు మీరడంతో అప్రమత్తమయ్యారని చెప్పారు. పోలీసులు, ప్రయాణికులపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారని, రెండు వేల మంది ఆందోళనల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. అభ్యర్థులను రెచ్చగొట్టిన కోచింగ్ సెంటర్లను గుర్తించామని ప్రకటించారు. వాట్సాప్ గ్రూపుల్లో చర్చించి దాడికి పాల్పడ్డారని, ఆధారాలతో సహా 46 మందిని అరెస్టు చేశామని వివరించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అల్లర్లలో.. అరెస్టైన వారంతా తెలంగాణ వాళ్లేనని వెల్లడించారు. రైల్వే యాక్ట్ 150 కింద నిందితులకు యావజ్జీవ శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే చర్యలు తప్పవని అనురాధ హెచ్చరించారు.

## రష్యా దూకుడు.. కీవ్ విలవిల

(మొదటి పేజీ తరువాయి)

సహా అనేక నిర్మాణాలు కుప్పకూలాయని, యుద్ధట్యాంకుల మరమ్మతుల కేంద్రం ధ్వంసమైందని, మికోలెయేవ్‌లో జరిపిన క్షిపణి దాడుల్లో 10 హొవిడ్జర్ శతఘ్నులు, 20 మిలటరీ వాహనాలు దగ్ధమైనాయని వెల్లడించారు.మరోవైపు లిజిమ్, సీవీరోడోనెట్స్కీ, మెటోల్‌కిన్ ప్రాంతాల్లో రష్యా దాడులు విస్తృతం చేసింది. డోన్‌బాస్ రీజియన్‌లోని లుషాంక్ ప్రాంతంలో ఫిరంగిదళాలతో విరుచుకపడింది. దాదాపు నాలుగువారాలుగా సీవీరోడోనెట్స్కీ ప్రాంతంలో రష్యా పై చేయి సాధించినప్పటికీ ఉక్రెయిన్ సేనలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. ఇంకా కొంత ప్రాంతంపై అవి పట్టు సడలించలేదు. దీంతో రష్యా తీవ్రాతితీవ్రంగా ప్రయత్నిస్తోంది. మిగతా ప్రాంతాల్లోనే సైన్యాన్ని సీవీరోడెనెట్స్కీ ప్రాంతానికి తరలిస్తోంది. మరో పట్టణం నోవోమోస్కోవ్‌లో ఓ చమురు డిపోను పేల్చివేయగా ఒకరు మరణించారు. నిజానికి ఈ ప్రాంతంలో శనివారంనాడు రష్యాకు చెందిన యుద్ధ ట్యాంకులను, వాహనాలను ఉక్రెయిన్ సేనలు పేల్చివేశాయి. కాగా ఆదివారంనాడు రష్యా రెచ్చిపోయింది. కాగా మెటోల్‌కిన్‌లో రష్యా కాస్త పై చేయి సాధించిందని, అంతమాత్రాన తామేమీ లొంగిపోలేదని ఉక్రెయిన్ ప్రకటించింది.

## జూలై 3న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మోడీ సభ

(మొదటి పేజీ తరువాయి)

కూడా నియమించింది. పార్టీ టికెట్‌ను ఆశించని వారికి నియోజకవర్గాలలో జన సమీకరణ బాధ్యతలను కట్టబెట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ప్రధాని బహిరంగసభపై చర్చకు పెట్టేలా కార్యాచరణను సిద్ధం చేశారు. మోడీ సభ ద్వారా తెలంగాణ పట్ల పార్టీ వైఖరిని స్పష్టం చేయడంతో పాటు అధికారాన్ని అప్పగిస్తే చేసే అభివృద్ధిపై కూడా ప్రజలకు ఒక అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తెలంగాణకు కేటాయించిన నిధులు, ఇచ్చిన ప్రాధాన్యతను సభ ద్వారా మరోసారి ప్రజల ముందుంచనున్నారు. ప్రధానితో పాటు ఈ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌తో పాటు పలువురు ప్రముఖులు ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగాలలో ప్రధానంగా టీఆర్ఎస్ వైఫల్యాలు, ప్రజలకిచ్చిన హామీలను ఏకరువు పెట్టడంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాలలో పేదల కోసం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసే అవకాశాలున్నాయని అంటున్నారు.

## జిల్లాకు అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి అందించిన సేవలు అభినందనీయం



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 19(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాకు అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి అందించిన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారిగా వరుణ్ రెడ్డి పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడుకోలు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, రాజేశం, జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో కేబీ జిల్లా కు అవార్డు రావడంలో వరుణ్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి ప్రజలలో మమేకమై అనేక సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని అన్నారు. జిల్లాలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో చురుగ్గా పనిచేశారని, అదే తరహాలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గా ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.“నూతనంగా జిల్లాలో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయి” అదే తరహాలో సేవలు అందించాలని కోరారు. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఆసిఫాబాద్ లో విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాను, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు మరింతగా ఆకర్షించాయని తెలిపారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ లో గిరిజనులకు సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. కేబీ ఆసిఫాబాద్ జిల్లా ను మరచిపోని, జిల్లాలోని అధికార యంత్రాంగం తన విధి నిర్వహణలో పూర్తి స్థాయిలో సహకారం అందించారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో రాజన్య మండల అధికారి దత్తు, ఈ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి: సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకే రవి




జన్నారం రూరల్, జున్ 19, ప్రజాపాలన: ఆదివాసీలు, పేదలు ,చేతి వృత్తిదారులేదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27 న చేపట్టిన చలో మంచిర్యాల కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకే రవి అన్నారు, ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోడు భూములకు హక్కు పత్రాలివ్వకుండ ఆదివాసులపై ఫారెస్ట్ శాఖ అధికారులు దాడులు, దౌర్జన్యాలు చేయిస్తు అక్రమ కేసులు పెట్టి గిరిజనులను జైల్లో పడేయడం జరుగుతుందని అన్నారు, పేదలకు సాగు భూములు, డబల్ బెడ్ రూం ఇండ్లు, పెన్షన్లు ఇవ్వడంలేదు. హక్కు పత్రాలు పట్టా పాస్ పుస్తాకలున్న భూములను కూడ గుంజుకొని ఫారెస్టు లో కలపడం జరుగుతుందని సూచించారు, పేదల భూములను ఇంటి స్థలాలను క్రీడా మైదానాల పేరుతో గుంజుకోవడం జరుగుతుందని తెలిపారు, మందమర్రిలో సంవత్సరములు గడిచిపోతున్నా తోళ్ళ పరిశ్రమను తెరిపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లేదుని అయన అవేదన వ్యక్తపరచారు, ఈ కార్యాక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరం అశోక్, జన్నారం మండల కార్యదర్శి గుడ్ల రాజన్న, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బి ప్రకాష్, ఎస్కే అబ్దుల్ల తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అక్రమ చెరువు మట్టి తోలకాలు ,పట్టించుకోని అధికారులు



బోనకల్, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో చెరువుల్లో మట్టి అక్రమ తవ్వకాలను విపరీతంగా తోలుకుంటున్న అధికారులు మాత్రం ఏమి పట్టించుకున్న పాపాన లేదు.వడ్డించే వాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా డోకా లేదని, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల చెరువుల్లో అక్రమ మట్టి తరలిస్తున్న అక్రమార్కులకు అధికారులకు సరిగ్గా సరిపోయేలాగా ఉంది.వివరాల్లోకి వెళ్లితే మండల వ్యాప్తంగా గల చెరువులలో ఏటువంటి అనుమతులు లేకుండా వేల ట్రక్కుల మట్టిని దర్జాగా తోడేస్తున్నారు. మండలంలో ఇంత జరుగుతున్నా అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టిని తోడేస్తున్న కానీ అధికారులకు సమాచారం ఉన్నా కానీ పట్టించుకోకపోవడంతో అధికారులకు ఏ స్థాయిలో ముడుపులు అందాయని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఆదివారం రోజున రావినూతల చెరువులో అక్రమ మట్టి తరలిస్తున్నారని స్థానికులు సమాచారం ఇవ్వడంతో రెండు జెసిబిలను ఎన్ఎస్పి జెఈ శాంతశ్రీ పోలీసుల సహకారంతో పోలీస్ స్టేషన్ కు తరలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన రెండు గంటల వ్యవధిలోనే జేసిబిలను అధికారులు వదిలివేయడంతో మతలబు ఏమి జరిగి ఉంటుందో అని పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులే వారికి రాత్రి వేళల్లో, సెలవు దినాల్లో తోలుకొమ్మనే సలహాలు అందిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.ఇదంతా గమనిస్తుంటే అసలు మండలంలో అధికారుల విధులు నిర్వహిస్తున్నారా? లేక కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తున్నారా? అనే సందేహం మండల ప్రజలకు కలుగుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న వారిపై చర్యలు తీసుకొని మట్టి అక్రమార్కుల బారినుండి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆలేరు ఎన్.సి.సి విద్యార్థుల సేవలు అభినందనీయం



యాదాద్రి భువనగిరి జిల్లా 19 జూన్ ప్రజాపాలన: ఎన్.సి.సి. విద్యార్థుల సేవలు ఎంతో అభినందనీయమని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.ఆలేరు జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో హీల్ స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో శాసనసభ్యురాలు సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉస్మానియా హాస్పిటల్ వైద్యుల బృందం ఉచిత మెగా వైద్య శిబిరం (ఎముకల) నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల ఆలేరు ఎన్.సి.సి.విద్యార్థులు చిన్న తనంలోనే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. పెరిగి పెద్దయ్యాక ఈ జ్ఞాపకాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ ప్రజలను అవగాహన చేసే విషయంలో 100 రోజులు కష్టపడడం అభినందనీయమన్నారు. గత ఎన్నో సందర్భాల్లో కూడా ఎన్.సి.సి. సేవలను ఉపయోగించుకున్నామని అలాంటి ఈ విద్యార్థుల భవిష్యత్ బాగుండాలని, ఎప్పటికి ఇలాగే ఎన్.సి.సి. ముందుండాలని ఆకాంక్షించారు. అలాగే మెగా శిబిరానికి విచ్చేసిన వైద్యుల బృందం తో పాటు వీరి సేవలను పలువురు అభినందించారు.

## పాలేరు లో ఘనంగా రాహుల్ గాంధీ 52వ జన్మదిన వేడుకలు ..



పాలేరు జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి : పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల పోట్టిశ్రీరాములు సెంటర్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గారు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు మన ప్రియతమ నాయకుడు, ఏ ఐ సి సి మాజీ అధ్యక్షుడు భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారి 52వ జన్మదిన వేడుకలు పాలేరు నియోజక వర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకురి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కొరట్లగూడెం ఎంపీటీసీ రేగురి వాసవి,మరియు నేలకొండపల్లి మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోసపాటి శేఖర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేషికేశ్,జిల్లా %దీజ% సెల్ కాంగ్రెస్డ్ నాయకులు బోయిన వేణు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,నేలకొండపల్లి మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయం లో బియ్యం ,పండ్లు పంపిణీ



బోనకల్, జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామానికి చెందిన ఆర్వపల్లి నరేష్ తన 23వ పుట్టినరోజును మండల కేంద్రంలోని శాంతి నిలయం లో జరుపుకున్నాడు. మానవత్వం చాటుకుని తన రోజువారి కులిపని చేసుకుంటు నాలుగు రికీ సహాయం చేయాలని ఆలోచనతో మండలకేంద్రంలో ఉన్నా శాంతి నిలయం లో ఉన్నా పిల్లలకు 25కేజిల బియ్యం, పండు పంపిణీ చేశారు. శాంతి నిలయం లో పుట్టినరోజు జరుపుకున్న నరేష్ ను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో మరీదు సత్యనారాయణ, కొంకిమళ్ల కార్తిక్, కోత్త గోపి పాల్గొన్నారు.

### షర్మిల పోటీతో జిల్లాలో మారనున్న రాజకీయ సమీకరణాలు



మధిర రూరల్ 19 జూన్ ప్రజా పాలన ప్రతినిధి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో జిల్లా రాజకీయ సమీకరణాలు మారబోతున్నా యని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు చింతకాని మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ షర్మిల పాలేరు నియోజకవర్గంలో సంచలన విజయం సాధిస్తారని వారు పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ షర్మిల పాలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో ఖమ్మం జిల్లా వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని వారు పేర్కొన్నారు. షర్మిల ఖమ్మం జిల్లాలో పోటీ చేయటం వల్ల ఖమ్మం జిల్లా వైయస్సార్ తెలంగాణ పార్టీ అడ్డాగా మారబోతుందని వారు పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో వైఎస్ షర్మిల పాదయాత్రను విజయవంతం చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులకు వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి కండువాను ఆవిష్కరించిన బిసి కమీషన్ మాజీ చైర్మన్ బిఎస్.రాములు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజనులకు రాజ్యాధికారవే లక్ష్యంగా బహుజనులను ఐక్యం చేస్తూ బహుజనుల సమస్యలపై పోరాటం చేస్తున్న పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి కండువా ఆవిష్కరించారు బిసి కమీషన్ మాజీ చైర్మన్ బి ఎస్ రాములు. హైదరాబాద్ లోని పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్)కేంద్ర కార్యాలయంలో జరిగిన కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో బి ఎస్ రాములు కండువా ను ఆవిష్కరించి పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు, ఐఆర్ఎస్, వీఆర్ఎస్ పార్స్ సభ్యులకు కండువాలు కప్పి సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండువా సామాజిక ఉద్యమాలలో ,రాజకీయాలలో చాలా ప్రధాన మైనదని ,జెండా , కండువా , గుర్తు ఒక సంస్థ గుర్తింపుకు చిహ్నాలని అన్నారు . ఈ కండువా ఆవిష్కరణ పార్స్ యొక్క బహుదూరపు ప్రయాణంలో ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు











. రెండు తెలుగు రాష్ట్రాలలో పూలె అంబేద్కర్ ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరి మెడలో ఈ కండువా ఉండాలన్నారు . బిసి ని ముఖ్యమంత్రి గా చేయాలన్న తలంపుతో బహుజనులకు రాజ్యాధికారం దక్కాలన్న పార్స్ ఆశయం ఎంతో గొప్పదన్నారు . ఇకనుండి ప్రతీ బహుజనుడు ఈ కండువాను బాధ్యతగా ధరించాలన్నారు .

**అంబేద్కర్ (మాస్టర్‌కీ) టివి ఛానల్ డైరెక్టర్ నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ**

శత గ్రంథ రచయిత,గౌరవప్రదంగా తన బాధ్యతలు నిర్వర్తించిన బిసి కమీషన్ మాజీ చైర్మన్ బి ఎస్ రాములు చేతుల మీదుగా కండువా ఆవిష్కరణ జరగడం హర్షణీయం అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బిసిలు ముఖ్యమంత్రులు అయ్యేలా పార్స్ కృషి చేస్తుందన్నారు .

**కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ ..**

కండువాతో కమిట్ మెంట్ వస్తుందని , పార్టీ బలంగా ఉంటుందని , పార్టీ బలపడితే బహుజన రాజ్యాధికారం సాధిస్తామని తద్వారా బిసిని ముఖ్యమంత్రిగా చూడొచ్చన్నారు . అందుకే కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ కండువా ఆవిష్కరణ జరిగిందన్నారు . మున్ముందు రెండు తెలుగు రాష్ట్రాలలో బహుజనులందరు ఇంతే గొప్ప కమిట్ మెంట్ తో రాజ్యాధికారం సాధించాలన్నారు . ఈ కండువాతోనే ప్రతీ ఒక్కరు రానున్న ఎన్నికల వరకు ప్రచారాన్ని నిర్వహించాలన్నారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాస్టర్ కీ ఛానల్ (అంబేద్కర్ టివి )డైరెక్టర్ లు నేరెళ్ల కోటేశ్వరరావు, కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ రవి ప్రసాద్ లతో పాటు పలువురు మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ లు , బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 'పీఎస్‌యూ'లు తిరిగి ప్రారంభించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న నేపథ్యంలో ఆయా సంస్థలను తిరిగి ప్రారంభించే అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భూములను తిరిగి ఇచ్చేయాలని కోరారు. వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను తిరిగి ప్రారంభిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు విస్తృతమవుతాయన్న సోయి ప్రస్తుత మోడీ ప్రభుత్వానికి లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశ ఆర్థికవ్యవస్థకు దన్నుగా నిలిచిన సంస్థలను అప్పనంగా అమ్మడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. ఇందులో భాగంగానే తెలంగాణలో ఉన్న హిందుస్థాన్ కేబుల్ లిమిటెడ్, హిందుస్థాన్ ఫ్లోరో కార్బన్ లిమిటెడ్, ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాసూటికల్స్ లిమిటెడ్, హెచ్ఎంటీ, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సీసీఐ), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను మోడీ ప్రభుత్వం తన డిజిన్వెస్ట్‌మెంట్ ప్రణాళికల్లో భాగంగా అమ్ముతోందన్నారు.

**గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన 7200 ఎకరాల భూమికి ప్రస్తుతం రూ.40 వేల కోట్లు**

తమ అమ్మకపు ప్రణాళికల్లో కేంద్రం పెట్టిన ఈ ఆరు సంస్థలకు గతంలోని రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 7200 ఎకరాల భూమిని కేటాయించాయని కేటీఆర్ తన లేఖలో గుర్తు చేశారు. ఇప్పుడు ఆ భూముల విలువ ప్రభుత్వ లెక్క ప్రకారం కనీసం 5 వేల కోట్ల రూపాయలపైనే ఉంటుందన్నారు. బహిరంగ మార్కెట్ ధరల ప్రకారం వాటి విలువ 40 వేల కోట్లు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. స్థానిక ప్రజలకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగాలన్న ఉదాత్తమైన లక్ష్యంతో గతంలో ఆయా కంపెనీలకు అత్యంత తక్కువ ధరకు ప్రభుత్వాలు పలు సందర్భాల్లో ఉచితంగానే భూములు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమ్మాలనుకుంటున్న ప్రభుత్వ రంగ సంస్థల భౌతిక ఆస్తులను తెలంగాణ ప్రజల హక్కుగానే తమ ప్రభుత్వం గుర్తిస్తోందన్నారు. ఆయా సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రైవేట్ పరం చేయడమంటే తెలంగాణ ఆస్తులను అమ్ముతున్నట్లుగానే ఇక్కడి ప్రజలు భావిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన ఆయా పరిశ్రమల భౌతిక ఆస్తులను ప్రైవేట్ పరం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజారవాణా కోసం చేపట్టే స్కై వే వంటి ప్రజోపయోగ ప్రాజెక్టులకు భూములు అడిగితే మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భూములను అమ్మే హక్కు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. తమిళనాడుతో పాటు చాలా రాష్ట్ర ప్రభుత్వాలు తమ భూ భాగంలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ రంగసంస్థల ఆస్తులను అమ్మే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో పీఎస్‌యూల అమ్మకంపైన పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు ప్రతి రూపంగా కొనసాగిన ఆయా సంస్థలను అమ్మడానికి బదులు పునరుద్ధరణ చేపట్టి వాటిని బలోపేతం చేయాలని సూచించారు. ఇలా చేయకుండా తెలంగాణలోని ఆయా కంపెనీల ఆస్తులను అమ్మి సొమ్ము చేసుకుని బయటపడతామంటే కచ్చితంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తిరిగి ప్రారంభించేందుకు అవకాశం లేకుంటే ఆయా సంస్థలున్న ప్రాంతంలోనే నూతన పరిశ్రమల ఏర్పాటుకు తమకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ లేఖలో కోరారు.

## అగ్నివీరులను బీజేపీ కార్యాలయాల్లో గార్డులుగా తీసుకుంటాం: కైలాష్ విజయవర్గీయ వ్యాఖ్య

న్యూఢిల్లీ: అగ్నిపథ్ పథకంపై ఓ వైపు ఆందోళనలు కొనసాగుతుండటం, కేంద్రం సైతం పట్టుదలగా అగ్నివీరుల నియామక ప్రక్రియ నెలరోజుల్లో ప్రారంభిస్తామని చెబుతున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయవర్గీయ వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పార్టీ కార్యాలయానికి సెక్యూరిటీ అవసరమైతే అగ్నివీరులకు తాను ప్రాధాన్యం ఇస్తానని విజయవర్గీయ మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. కాగా, విజయవర్గీయ వ్యాఖ్యలను కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, శివసేన, ఏఐఎంఐఎం నేతలు తప్పుపట్టారు.దీనికి ముందు, మీడియాతో విజయవర్గీయ మాట్లాడుతూ..."అగ్నివీరులు మిలటరీలో నాలుగేళ్లు శిక్షణ పొంది సర్వీసు నుంచి బయటకు వచ్చేటప్పుడు రూ.11 లక్షలు పొందుతారు. అగ్నివీర్ బాడ్జి కూడా ఉంటుంది. బీజేపీ కార్యాలయానికి సెక్యూరిటీ కోసం ఎవరినైనా తీసుకోవాల్సి వస్తే అగ్నివీరులకు నేను ప్రాధాన్యం ఇస్తాను" అని అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి.యువకులు, దేశంలోని మిలటరీ సిబ్బందిని అగౌరవపరచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.


# ఓట్లు చీల్చే దిశగా గులాబీ అడుగులు...

హైదరాబాద్, జూన్ 18, :తెలంగాణ రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయా? ఇంచుమించుగా రెండు దశాబ్దాలకు పైగా రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా నిలిచిన, తెలంగాణ అస్తిత్వ వాదం తెరమరుగవుతోందా? ఆంధ్ర పాలకులు, ఆంధ్ర రాజకీయ నాయకుల పట్ల ఉద్యమ కాలంనాటి వ్యతిరేకత కరిగిపోతోందా? అప్పటి బద్ధ శత్రువులే ఇప్పుడు అధికార పార్టీకి ఆప్త మిత్రులు అవుతున్నారా? అంటే, అటునుంచి అవుననే సమాధానమే వస్తోంది. సమైక్యవాదానికి ప్యాంటూ, షర్టు వేస్తే ఎలా ఉంటుందో అలా ఉండే, ఉండవల్లి అరుణ కుమార్' ను ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ ప్రగతి భవన్' కు ప్రత్యేకంగా ఆహ్వానించి, ఆయనతో రాజకీయ చర్చలు జరపడం తెలంగాణ రాజకీయాల్లో సంచలనమే అయింది. ఈ నేపధ్యంలో. ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, మేధావి వర్గాలో ఇదే చర్చ జరుగుతోంది. నిజానికి, ఆంధ్రా తెలంగాణ మధ్య ఉద్యమం గీసిన విభజన రేఖ చెరిగి పోతోందనే అభిప్రాయానికి బలాన్ని చేకూర్చే అంశాలు చాలానే ఉన్నాయని అంటున్నారు, రాజకీయ విశ్లేషకులు. అదలా ఉంటే, ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ కాలం నుంచి కూడా తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆంధ్రా పెట్టుబడి దారులకు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతామనే చెపుతూ వచ్చారు. అయితే, అప్పుడు ఉద్యమ అవసరాల దృష్ట్యా ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారని సరిపెట్టుకున్నా, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం అక్షరాలా అదే పంథాలో పయనిస్తోంది...అందుకే ప్రభుత్వ కాంట్రాక్టులలో, ఇతరత్రా పెట్టుబడుల విషయంలో తెరాస ప్రభుత్వం ఆంధ్రా పెట్టుబడిదారులకే ప్రాధన్యత ఇస్తోందనే విమర్శలు వినవస్తున్నాయి. అయితే ఇదేదో హఠాత్తుగా, అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం కాదు. నిజానికి, 2014 ఎన్నికల ఫలితాలు వచ్చిన కొద్ది గంటల్లోనే, కేసీఆర్, తెలంగాణ భవిష్యవాణిని విస్పష్టంగా వినిపించారు. 'తెరాస ఇక ఎంత మాత్రం ఉద్యమ పార్టీ కాదు, ఫక్తు పదహారు అణాల రాజకీయ పార్టీ' అని ప్రకటించారు. ఇక అక్కడి నుంచి ఏమి జరిగిందన్నది చరిత్ర .. అనేక మంది ఉద్యమకారులు ఆరోపిస్తున్న లేదా విశ్లేస్తున్న విధంగా తెలంగాణ ఉద్యమ ఆనవాళ్ళు ఏవీ మిగలకుండా తుడుచుకుంటూ వస్తున్నారు.రాజకీయ పునరేకీకరణ పేరున తెలంగాణ ఉద్యమాన్ని అవహేళన చేసిన, ఒకప్పుడు తమ నోటితోనే తెలంగాణ ద్రోహులగా ముద్ర వేసిన అందరినీ చేరదీశారు. అందలం ఎక్కించారు. అందుకే ఈరోజున్న మంత్రి వర్గంలో సగం మందికి పైగా 'తెలంగాణ ద్రోహులే' ఉన్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, ముఖ్యమంత్రి తెలంగాణ ద్రోహులకు మంత్రి పదవులు ఇవ్వడాన్ని కూడా సమర్ధించుకున్నారు అనుకోండి అది వేరే విషయం. ఇన్నెందుకు, రాష్ట్రంలో ఈ ఎనిమిదేళ్ళలో, ఆంధ్ర కాంట్రాక్టర్ల పుణ్యాన రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యాయి, ప్రగతి భవన నిర్మాణం అయితే ఇంకా వేగంగా పూర్తయిందికానీ, తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్థూప నిర్మాణం మాత్రం, అది కూడా ఆంధ్రా కాంట్రాక్టర్ కే కట్ట బెట్టినా, పూర్తి కాలేదు. అలాగే 1200 మంది అమరవీరులలో సగం మందికి కూడా ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందలేదు. అందుకే ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భూస్థాపితం చేసి, తమ కుటుంబ పాలనను సుస్థిరం చేసుకునేందుకు దిశగా అడుగులు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే 1200 మంది అమర వీరుల త్యాగాలను ఏనాడూ స్మరించని, తెరాస నాయకులు, ఒక్క కేసీఆర్ వల్లనే తెలంగాణ సాధ్యమైందని, ఆయన చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చారనే అర్థ సత్యాన్ని పెద్దగా ప్రచారం చేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.అయితే, విమర్శల దారిన విమర్శలు సాగుతున్నా, ముఖ్యమంత్రి అడుగులు ముందుకే పడుతున్నాయి. అదలా ఉంటే, ఇప్పుడు ఏపీతో రాజకీయ సంబంధాలను పెనవేసుకునే ప్రయత్నాలు కూడా ముమ్మరంగా సాగుతున్ననాయని అంటున్నారు. అయితే, ఇది కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలో భాగమే కావచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం పొత్తును బూచిగా చూపించి, సెంటిమెంట్ ను క్యాష్ చేసుకున్న కేసీఆర్, ఇప్పుడు రూటు మార్చారని అంటున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత, తెలంగాణ సెంటిమెంట్ ను ఎప్పుడోనే అధిగమించిన నేపథ్యంలో ఇప్పుడు కేసీఆర్, సెంటిమెంట్ ను పక్కన పెట్టి, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు ఏపీ రాజకీయాలను వ్యూహాత్మకంగా ఉపయోగించు కుంటున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఉండవల్లితో భేటీ అయినా, షర్మిల పాదయాత్రను సాఫీగా నడిపిస్తున్నా, పవన్ కళ్యాణ్ ను తెలంగాణ ఎన్నికల బరిలో దింపుతున్నా, అన్నిటి లక్ష్యం అదేనని, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడమే అని విశ్లేషకులు అంటున్నారు. నిజానికి, రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఏ చిన్న ఆందోళన చేపట్టినా, తెరాస ప్రభుత్వం అడుగడునా అవరోధాలు కల్పిస్తుంది. హౌస్ ఆరెస్టులతో నేతలను నిర్బంధిస్తుంది.నాయకులు, కార్యకర్తల మీద కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తుంది.ఒక్క రేవంత్ రెడ్డి పైనే వందకు పైగా కేసులు ఉన్నాయంటే, పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చును. అలాగే, బండి సంజయ్ పాదయాత్రలో అనేక అవరోధాలు సృష్టించింది. చివరకు ఆయన కార్యాలయంలో దీక్ష చేపట్టినా, పోలీసులు తలుపులు బద్దలు కొట్టి మరీ అరెస్ట్ చేశారు. కానీ, వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సాగిస్తున్న ప్రజాప్రస్థానం పాదయాత్రకు మాత్రం పోలీసులు ఎక్కడా అభ్యంతరం చెప్పరు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 20, జూన్ 2022

## మతాలు కాదు... మనిషే ప్రధానం

అన్నిరకాలుగా నాశనమవుతూ ఉన్న మనిషిని బతికించుకోవాల్సిన అవసరం వచ్చింది. తన అలసత్వం, అజ్ఞానం, మూర?త్వం వల్ల మనిషి తన ఉనికికే ప్రమాదకారి అవుతున్నాడు. మనిషి సజీవంగా ఉంటేనే ప్రభుత్వాలైనా, హక్కుల పోరాటాలైనా ఉనికిలో ఉంటాయి. అందుకే భూమి మీద ప్రమాదంలో ఉన్న మనిషిని ముందు బతికించు కోవాలి. అందుకు తగిన అవగాహన పెంచుకోవడానికే ఈ జూన్ 21ని మనం 'హ్యూమనిస్ట్ డే'గా జరుపుకొంటున్నాం. అన్ని దశల్లో అన్నివేళలా మానవాభ్యుదయాన్ని కాంక్షించేదే మానవ వాదం. ఫ్రెడ్రిక్ ఇమ్మాన్యుల్ నైథమ్మర్ తొలిసారి 1808లో 'హ్యూమనిజం' అనే పదాన్ని రూపొందించాడు. పద్దెనిమిది, పంతొమ్మిది శతాబ్దాలలో మానవ అవసరాల మీద శ్రద్ధ పెట్టడం, పనికిరాని విశ్వాసాల్ని పక్కకు నెట్టడం, ప్రతి దానికీ కారణాన్ని అన్వేషించడంతో ప్రారంభమై 'మానవ వాదం' ఒక ఆలోచనా ధోరణిగా రూపుదిద్దుకోవడం మొదల య్యింది. ఆ ఆలోచనా ధోరణి అన్ని కళల్లోకి వ్యాపించింది. మానవవాద దృక్పథంలోంచి లలిత కళలు, కవిత్వం, విద్య, వైద్యం వంటి రంగాలన్నీ బలపడుతూ వచ్చాయి. ప్రతిచోటా, ప్రతి రంగంలో ప్రశ్నకు విలువ పెరుగుతూ వచ్చింది. ఆ ప్రశ్న లకు సమాధానాలు అన్వేషించుకునే క్రమంలో హేతువాదంతో కూడిన మానవవాదం, శాస్త్రీయ అవగాహనా వ్యాప్తి చెందాయి. తొలిసారిగా 1933లో 'హ్యూమనిస్ట్ మానిఫెస్టో' చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన సదస్సులో విడుదల అయ్యింది. ఆ మానిఫెస్టో ప్రధానంగా... కారణం, నైతికత, సామాజికఆర్థిక న్యాయం, సమన్వయం అనే సూత్రాల మీద ఆధారపడింది. వీటన్నింటితోపాటు మరొక విషయం ప్రత్యేకంగా చర్చించ బడింది. అదేమిటంటే ఆధారం లేని విశ్వాసాలు, మూఢ నమ్మ కాలను పక్కకు నెట్టి, వైజ్ఞానిక అవగాహనను పెంపొందించా లనీ, దానిపై ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉందనీ కూడా మాని ఫెస్టోలో రాశారు. మానవవాదం గురించి అవగాహన పెరుగు తున్న దశలో ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ నిఘంటువు ఒక వ్యతిరేకమైన అర్థాన్ని ప్రచురించింది. దాన్ని రూపొందించిన బృందంలో ఒక ఇంగ్లిష్ వాడు, హ్యూమనిస్టులంటే చులకన భావం గలవాడు ఆ అర్థాలు రాశాడు. 'దైవ భావనను ధిక్కరించేవారు', 'ఉట్టి మానవతావాదులు', 'అరాచక వాదులు', 'ఆస్తులను దోపిడీ చేయువారు' అని రాశాడు. బహుశా అతను విశాలమైన భావ జాలంతో, ప్రగతిశీల ధోరణితో ఆలోచించలేనివాడై ఉంటాడు. అందువల్ల అతను తన అక్కసును అలా వెళ్లగక్కుకున్నాడు. అది మాత్రమే కాదు, అలాంటి మరికొన్ని సంఘటనలు జరుగుతూ రావడం వల్ల సహజంగా మతతత్వ వాదులకు వెయ్యేనుగుల బలం చేకూరింది. అదే సమాజంలో వేళ్లానుకుని పోయింది. తరతరాలుగా ప్రపంచవ్యాప్తంగా దైవభావన బలం పుంజు కుంది. దాని పర్యవసానంగానే మతాన్ని, దైవాన్ని ప్రశ్నించిన వారు దుర్మార్గులు, పాపాత్ములు, చెడ్డవారు అనే ముద్ర వేయ బడుతూ వచ్చారు. అందుకే చూడండి. పరిస్థితి ఈనాటికీ పూర్తిగా మారలేదు. మత విశ్వాసాలలో పడి కొట్టుకుపోయే వారిని మామూలు మనుషులుగా పరిగణిస్తున్నారు. స్వేచ్ఛాలో చనతో హేతుబద్ధంగా మాట్లాడేవాళ్లను 'పిచ్చి'వాళ్ల కింద జమ కడుతున్నారు. విశాల హృదయంతో ఆలోచించలేని వారినీ, ఈ దేవుడు కాదు ఆ దేవుడనీ, ఈ మతం కాదు ఆ మతమనీ కొట్టుకు చచ్చేవారిని సమాజంలో అక్కడక్కడ అప్పుడప్పుడు కొందరు మహాను భావులు హెచ్చరిస్తూనే వచ్చారు. వాస్తవంలోంచి ఆలోచించం డనీ, కారణాల్ని వెతకండనీ బోధిస్తూనే వచ్చారు. అలాంటి వారిలో ఎర్నెస్ట్ రెనన్ పేరు తప్పక చెప్పాలి. 'జ్ఞానం యొక్క భవిత: 1848 నాటి ఆలోచనలు' అనే గ్రంథంలో ఆయన ఇలా రాశాడు... "భవిష్యత్తులో మతమేదైనా ఉంటే, అది మా'నవ' వాదం అని నేను మనస్ఫూర్తిగా నమ్ము తున్నాను. శాఖోపశాఖలుగా ఉన్న ఈ విశ్వాసాలన్నీ ఒక్కతాటిపై కొచ్చి, నైతిక విలువలతో కూడిన మా'నవ'వాదంగా రూపు దిద్దుకుంటుంది తప్పదు!" దుర్మార్గాల్ని ఆపే శక్తి సంప్రదా యాలకు లేదు వైజ్ఞానిక అవగాహన పెరిగితేనే మానవత్వం వికసిస్తుంది!


### అలా... ఉన్నంతవరకు



ప్రేమ నిర్వచనం
అనేక విపర్యయాల నడిమి ఊగిసలాట
అది ఓడిపోయి గెలుస్తుందా
గెలిచి ఓడిపోతుందా
అన్నంత సులువు కాదు తేల్చడం
గొడ్డళ్ళు
వేటకొడవళ్ళు
ప్రేమకసలు సంబంధించని వస్తువులు
నిజానికి ప్రేమ
ఓడనూ ఓడదు
గెలవనూ గెలవదు
నిరతమూ ఉంటుందంతరంగంలో
అలా... ఉన్నంతవరకు ప్రాణం!

– ఏనుగు నరసింహారెడ్డి

### ఉక్కపోత



ఉగ్రరూపం దాల్చిన
నూరీడి నెత్తి మీద
నుంచి
ఉష్ణ జలపాతం
భూమ్మీదకు జారుతుంది
మా ఊరులో కాగుతున్న
నదిలా
అది ఉరకలేస్తుంది
జనాలు దేహాలన్నీ
చెమట బావులవుతున్నాయి
చుక్క నీటి కోసం,
చల్లని గాలి కౌగిలి కోసం
దేహాలపై అణువులన్నీ
ఎడారి ఇసుక రేణువుల్లా ఎదురు చూస్తున్నాయి

– పి.శ్రీనివాస్ గౌడ్

# వెంకయ్య రాష్ట్రపతి అయ్యేనా?



ఉపరాష్ట్రపతులు రాష్ట్రపతిగా పదోన్నతి పొందే సంప్రదాయమున్నది. మరి ప్రస్తుత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడూ రాష్ట్రపతి అవుతారా? దక్షిణ భారతావనికి చెందిన వెంకయ్యను బిజెపి అధిష్ఠానవర్గం ఏ మేరకు ఆదరిస్తుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు జరగనున్న ఎన్నికలపై హిమాచలం నుంచి కన్యాకుమారి దాకా ఎంతోమంది ఆసక్తి చూపుతున్నారు. గతంలో ఉపరాష్ట్రపతులుగా ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి. గిరి, ఆర్. వెంకట్రామన్, డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్ నారాయణన్‌లు రాష్ట్రపతులయ్యారు. అదే కోవలో వెంకయ్యకు రాష్ట్రపతిగా పదోన్నతి లభించగలదని ముఖ్యంగా దక్షిణాది ప్రజలు ఆశిస్తున్నారు. 1992లో రాష్ట్రపతిగా ఆర్. వెంకట్రామన్, ఉపరాష్ట్రపతిగా డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ ఉన్నారు. శంకర్ దయాళ్ శర్మ ఉపరాష్ట్రపతి కాక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఎన్‌టి రామారావును అప్పటి గవర్నర్ రామ్‌లాల్ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడంతో ఏర్పడిన సంక్షోభం పరిష్కారానికి ప్రధాని ఇందిర.. డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా పంపారు. కాషాయ వస్త్రాలు ధరించే ఎన్‌టిఆర్‌ను శంకర్ దయాళ్ శర్మ అభిమానించేవారు. ఆ తరువాత ఉపరాష్ట్రపతిగా ఉన్న శంకర్ దయాళ్ శర్మను రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రధాని పీవీ నరసింహారావు ప్రకటించారు. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్న ఎన్‌టిఆర్ కాంగ్రెస్ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. తన అభ్యర్థిత్వాన్ని ఎన్‌టిఆర్ వ్యతిరేకించటంతో శంకర్ దయాళ్ శర్మ మనస్తాపం చెందారు. శంకర్ దయాళ్ శర్మకు ముందు ఉపరాష్ట్రపతిగా ఉన్న ఆర్ వెంకట్రామన్ రాష్ట్రపతి అయ్యారు. తొలి ఉపరాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయ్యారు. తదనంతరం జాకీర్ హుస్సేన్, వి.వి. గిరి, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్. నారాయణన్‌లు రాష్ట్రపతులుగా పదోన్నతులు పొందారు. 1992లో శంకర్ దయాళ్ శర్మను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన సమయంలో ఎన్‌టిఆర్ నల్లమల అడవుల్లో సినిమా షూటింగ్‌లో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శంకర్ దయాళ్ శర్మపై హరిజన అభ్యర్థిని రంగంలోకి దించుతామని ఎన్‌టిఆర్ ప్రకటించారు. ప్రతిపక్షాలకు అభ్యర్థి దొరకలేదు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన రాజ్యసభ సభ్యుడు ఒకరు ఉపరాష్ట్రపతిగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారని, ఆయన ఎవరో తెలుసుకోవాలని మాజీ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మమ్ములను ఆదేశించారు. దీంతో మేము ఆరా తీయగా ఆ అభ్యర్థి మా బెంచీలో కూర్చొనే జి.జి స్వెల్ అని వెల్లడయింది. ఆయనను విపి సింగ్ వద్దకు తీసుకు వెళ్ళాం. ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేయాలని భావించిన స్వెల్ ఊహించని విధంగా రాష్ట్రపతి అభ్యర్థి అయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శంకర్ దయాళ్ శర్మకు 6,75,504 ఓట్లు (65.65 శాతం), నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి జి.జి. స్వెల్‌కు 3,46,485 ఓట్లు (35.35 శాతం) వచ్చాయి. శంకర్ దయాళ్ శర్మ 3,29,317 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1992 ఆగస్టులో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరిగింది. ఎన్‌టిఆర్‌తో మాట్లాడితే బాగుంటుందని ప్రధాని పీవీకి మేము (తెలుగుదేశం పార్టీ ఎంపీలు) సూచించాం. ?? రాష్ట్రపతి ఎన్నికల్లో అనవసరమైన గందరగోళం చోటు చేసుకొంది. మళ్లీ అటువంటి పరిస్థితికి తావు లేకుండా ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవంగా, సాఫీగా జరగాలంటే ముందుగా ఎన్‌టిఆర్‌తో మాట్లాడటం మంచిదని సూచించాం. పీవీ.. ఎన్‌టిఆర్‌కు ఫోన్ చేసి 'రామారావు గారూ, మీరు ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు? మీరు హైదరాబాద్‌లో కూర్చుంటే ఎట్లా, ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించాలి. రేపు ఉదయం విమానంలో ఢిల్లీ రండి. విమానాశ్రయం నుంచి నేరుగా మా నివాసానికి అల్పాహార విందుకు రావాలి' అని ఆహ్వానించారు. పీవీ ఆహ్వానం మేరకు ఎన్‌టిఆర్ ఉదయం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఆ చర్చల్లో కెఆర్ నారాయణన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. 7%--%రైసీనా రోడ్‌లో మింటే పద్మనాభం నివాసంలో ఎన్‌టిఆర్ విడిది చేశారు. అక్కడ విలేఖరులతో కె.ఆర్ నారాయణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు చేసినట్లు ఎన్‌టిఆర్ ప్రకటించారు. 'నేను ఇంకా మా పార్టీలోను, మిగిలిన పార్టీలతోనూ చర్చించి ఏకాభిప్రాయం సాధించాలి. ఇవి పూర్తికాక ముందే ఈ పెద్ద మనిషి ఏమిటి ఇలా అభ్యర్థిని ప్రకటించారని' పీవీ విస్తుపోయారు. అంతకుముందు కేరళకు చెందిన ఉన్నత విద్యావంతుడు కెఆర్ నారాయ ణన్‌ను ఉపరాష్ట్రపతిగా పరిశీలిస్తున్నట్లు ప్రధాని పీవీ... ఎన్‌టిఆర్ దృష్టికి తెచ్చారు. ప్రతిపక్షాలు సహకరించాలని పీవీ చేసిన అభ్యర్థనను ఎన్‌టిఆర్ అంగీకరించారు. ఆ తరువాత ప్రెస్ మీట్ పెట్టి ఉపరాష్ట్రపతిగా కె.ఆర్ నారాయణన్ పోటీ చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ ప్రకటించారు. లోక్‌సభ, రాజ్యసభల్లోని 713 ఓట్లల్లో జోగేందర్ సింగ్‌కు ఒకే ఓటు వచ్చింది. దీంతో నారాయణన్ భారీ ఆధిక్యతతో ఎన్నికయ్యారు. 2017లో ఉపరాష్ట్రపతి పదవికి తన పేరు పరిశీలనకు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు అంతగా సుముఖత చూపలేదు. అప్పట్లో నేను ఐదారుసార్లు ఫోన్ చేసి రాష్ట్రపతి కావటానికి తొలిమెట్టు ఉపరాష్ట్రపతి పదవి కనుక దానిని అంగీకరించాలని సూచించాను. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వివి గిరి, ఆర్. వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్ నారాయణన్‌లు ఉపరాష్ట్రపతులుగా చేసి రాష్ట్రపతులుగా పదోన్నతులు పొందారు కనుక ఆ పరంపరలో మీకూ రాష్ట్రపతిగా అవకాశం వస్తుందని చెప్పాను. మరలా ఎటుతిరిగీ భారతీయ జనతాపార్టీ అధికారాన్ని నిలబెట్టుకొంటుంది కనుక మీకు ఖాయంగా రాష్ట్రపతి అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నాను. నీలం సంజీవరెడ్డి తరువాత మరలా 40 ఏళ్ళకు ఒక తెలుగువాడు రాష్ట్రపతి అయ్యే అవకాశాన్ని జారవిడవవద్దని కోరాను. ఉపరాష్ట్రపతి రాజ్యసభ అధ్యక్షునిగా సభను నిర్వహించాలి. రాజ్యసభ అధ్యక్షుడు కుర్చీలో కూర్చొనివుంటే ప్రధానితో సహా అందరూ కింద ఉంటారు. రాజ్యసభ అధ్యక్షుడు కాకితో కబురుచేస్తే ప్రధానితో సహా ఏ మంత్రి అయినా, ఏ అధికారి అయినా స్వయంగా వెళ్ళి ఉపరాష్ట్రపతిని కలవాలి. అంతేకాని ఎవరివద్దకూ ఉపరాష్ట్రపతి వెళ్ళే పని ఉండదు అని నాతోపాటు అనేక మంది మిత్రులు, శ్రేయోభిలాషుల సూచనల మేరకు వెంకయ్య అప్పట్లో అంగీకరించారు. ఐదేళ్ళు ఉపరాష్ట్రపతిగా రాజ్యసభను సక్రమంగా నిర్వహించారు.

రాజ్యసభ అనేది ఎగువసభ. ఎగువసభగా ఉన్న రాజ్యసభ దిగువసభలో చోటుచేసుకొన్న వేడి, ఉద్రేకాన్ని తగ్గించటానికి ఉపయోగపడుతుంది. వేడిగా ఉండే టీని చల్లార్చటానికి సాసరు మాదిరిగా, దిగువసభ అయిన లోక్‌సభలో చోటుచేసుకొనే ఉద్రిక్తతను, వేడిని చల్లారుస్తుంది. లోక్‌సభకు పని ఒత్తిడి తగ్గించటానికి రాజ్యసభను ఏర్పాటు చేశారు. అనుభవజ్ఞులు, మేధావులను నామినేషన్ ద్వారా రాజ్యసభకు ఎంపికచేసే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. అంతేగాక ఆయా పార్టీల నిర్మాణంలో ప్రజారంగంలో సేవచేసిన వారికి అన్ని అర్హతలు ఉండి, అవకాశాలు రానివారి అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి రాజ్యసభలో అవకాశం కల్పించటం రివాజు. రాజ్యసభ అనేది కేవలం ఎగువసభే కాకుండా రాష్ట్రాల మండలి. ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను అది ప్రతిబింబిస్తుంది. ఉపరాష్ట్రపతి పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించిన వెంకయ్య నాయుడు రాష్ట్రపతిగా ఎన్నిక కావాలని దేశ ప్రజలందరూ ఆశిస్తున్నారు.

# మన ప్రాచీన వైద్యాన్ని పునరుద్ధరించాలి



ప్రతి మనిషీ ఆరోగ్యం కోరుకుంటాడు. ఏ పని చేయాలన్నా ప్రాథమికంగా మనిషి ఆరోగ్యవంతుడై ఉండాలి. అందుకే అన్ని భాగ్యాల్లో కెల్లా ఆరోగ్యాన్ని మాత్రమే మహా భాగ్యం అన్నారు. అటువంటి ఆరోగ్యం సరిగా లేనప్పుడు చికిత్స తప్పనిసరి. ఇప్పుడంటే ఆధునిక అల్లోపతి వైద్య విధానం రాజ్యమేలు తోంది కానీ... అత్యంత ప్రాచీన కాలం నుంచీ ఇటీవలి కాలం వరకూ భారతదేశంలో ఆయుర్వేద వైద్య విధా నంలోనే చికిత్స అందించారన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. అటువంటి మన దేశీయ వైద్య విధానానికి ఇవ్వాళ అంతగా ప్రాముఖ్యం లభించడంలేదు. ఆయుర్వేదమే కాదు... యునాని, హోమియో వైద్య విధానాలు సైతం చౌకగా ప్రజలకు చికిత్స అందించడానికి ఉపయోగపడు తున్నాయి. కానీ దురదృష్టవశాత్తు ఈ విధానాల కన్నా అత్యంత ఖరీదైన అల్లోపతికే ప్రభు త్వాలు పెద్దపీట వేస్తున్నాయి. మిగతా మూడింటితో పోల్చినప్పుడు అల్లోపతి ఎక్కువ శాస్త్రీయమైనదని నమ్మడమే ఇందుకు కారణం కావచ్చు. అలాగే అల్లోపతి వైద్యవిధానంలో రోగ లక్షణాలు లేదా బాధ తొందరగా తగ్గుతుందనేది మరో కారణం. అలాగే పెద్ద పెద్ద శస్త్ర చికిత్సలు చేసి రోగులను బతికించే శాస్త్రీయ విధానంగానూ ప్రజలలో దానికి పేరున్నమాటా నిజం. చరకుడు, సుశ్రుతుని కాలం నుండి కూడా ఆయుర్వేద వైద్యం భారత ఉప ఖండంలో వ్యాపించి ఉంది. ఆయుర్వేదంలోనూ అనేక ఛేదనాల (అంగాలను తొల గించడం) రూపంలో శస్త్ర చికిత్సలు జరిగేవి. రాచ పుండ్లు (కేన్సర్లు), పక్షవాతానికీ, అనేక దీర్ఘకాలిక వ్యాధులకూ, వ్రణాలకూ అద్భుతమైన చికిత్సలు జరిగేవి. అడవులూ, పొలాలూ, పెరడులూ, వంటిళ్లూ... ఎక్కడ చూసినా ఆయుర్వేదానికి అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేవి. అయితే అల్లోపతి విధానం అనేక కారణాలవల్ల ప్రజల్లో ఆదరణ పొంద డంతో మన దేశీయ వైద్యం క్రమంగా పడకేసింది. అలాగే గత రెండు మూడు దశాబ్దాలుగా హోమియో వైద్య విధానం అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతున్న నేపథ్యంలో భారత్‌లోనూ విస్తరిస్తోంది. ముఖ్యంగా ఈ హోమియో వైద్య విధానంలో వ్యక్తి శారీరక ధర్మాలను అంచనా వేసి వైద్యులు మందులను ఇస్తారు. అల్లోపతి వైద్యంతో పోల్చుకున్నపుడు ఖర్చు కూడా తక్కువ అవుతుంది. మొండి రోగాలను నయం చేయగలిగిన శక్తి హోమియోపతికి ఉన్నదని నమ్మకం కూడా ఇటీవల ప్రజల్లో పెరిగిపోవడంతో హోమియో వైద్యానికి గిరాకీ కూడా గణ నీయంగానే పెరుగుతున్నది. అయితే ప్రభుత్వపరంగా హోమియో, ఆయుర్వేద, యునాని వైద్యవిధానాలకు ప్రోత్సాహం అల్లోపతితో పోల్చి చూసినప్పుడు తక్కువగానే ఉందని చెప్పక తప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా మన ప్రాచీన వైద్య విధానాల ద్వారా ప్రజలకు చౌకగా చికిత్స అందించడానికి కృషి చేస్తాయని ఆశిద్దాం. ఇప్పటికే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్' ద్వారా మన సంప్రదాయ వైద్యవిధానాలను ప్రజలకు చేరువ చేస్తోంది. మన రెండు తెలుగు రాష్ట్రాలూ అనేక ఆయుర్వేద కళాశాలలూ, వైద్యశాలలూ నెలకొల్పు తుండటం గమనార్హం. కాకపోతే అల్లోపతి వైద్య కళాశాలలు, ఆస్పత్రుల సంఖ్యతో పోల్చుకుంటే మిగిలిన వైద్య విధానాలకు చెందిన కాలేజీలు, వైద్యశాలలూ తక్కువ అనేది సుస్పష్టం. ముఖ్యంగా వ్యాధి మొదటి, రెండో దశల్లో ఉన్నప్పుడు అల్లోపతి డాక్టర్లకన్నా ఆయుర్వేద, హోమియో వైద్యుల దగ్గరకు వెళ్లడం వల్ల ప్రజలకు తక్కువ ఖర్చుతో సులువైన వైద్యం అందుతుంది. అందుకే ప్రాథమిక, మాధ్యమిక స్థాయిల్లో తప్పనిసరిగా ఆయుర్వేదం వంటి సంప్రదాయ వైద్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

# 21 తర్వాతే.. రాష్ట్రపతి ఎన్నికపై నిర్ణయం

న్యూడిల్లీ, జూన్ 18, :రాష్ట్రపతి ఎన్నికల్లో ఓ కీలకాంశం తెరవిూదికి వస్తుంది. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఏకాభిప్రాయానికి, ఏకగ్రీవానికి అధికార ఎన్డీయే కూటమి విపక్షాలతో సంప్రదింపులకు శ్రీకారం చుట్టింది. అయితే, ఏకగ్రీవ యత్నాలను నెరపుతున్న నేతలు ఈ అంశాన్ని ప్రస్తావించినా విపక్ష నేతల నుంచి పెద్దగా స్పందన రాకపోవడంతో ఏకగ్రీవం కోసం జరిపే యత్నాలు సఫలమవడం అనుమానమేనంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఆజాదీకా అమృత మహోత్సవం జరుపుకుంటున్న సంవత్సరంలో జరుగుతున్న ఎన్నికలు కాబట్టి రాష్ట్రపతి ని ఏకగ్రీవం చేద్దామని మోదీ తరపున రాజ్‌నాథ్ సింగ్ జేపీ నడ్డా వంటి నేతలు విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే , శరద్ పవార్, మమతా బెనర్జీ (లకు సూచించారు. ఏకగ్రీవం సంగతి సరేగానీ.. అధికార కూటమి తరపున రాష్ట్రపతి అభ్యర్థి ఎవరో ముందు చెప్పాలని ఖర్గే, పవార్, బెనర్జీ ఎన్డీయే ప్రతినిధులను నిలదీశారు. ముందు అభ్యర్థి ఎవరో చెబితే అప్పుడు ఎన్నికలు జరుగుతున్న ప్రత్యేక సందర్భం అతనికి వర్తిస్తుందో లేదో ఆలోచిస్తామని విపక్ష నేతలు కుండబద్దలు కొట్టినట్లు తెలుస్తోంది.జూన్ 15వ తేదీన రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడి.. నామినేషన్ల పర్వం మొదలైన సంగతి తెలిసిందే. సరిగ్గా అదే రోజు విపక్షాలతో సమావేశం నిర్వహించారు మమతా బెనర్జీ. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ సుమారు రెండున్నర గంటలపాటు 17 విపక్షాలు భేటీ అయ్యాయి. ఈ భేటీలో విపక్షాల తరపున రాష్ట్రపతి పదవికి పోటీ చేయాల్సిందిగా ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌ను ఆల్మోస్ట్ అన్ని విపక్షాలు కోరాయి. అయితే వారి వినతిని శరద్ పవర్ తిరస్కరించారు. తానింకా యాక్టివ్ పాలిటిక్స్‌లోనే వున్నానని, అందుకే ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయనని శరద్ పవార్ సమావేశంలో చెప్పారు. అయితే.. ఎలాగో ఓడిపోయే పదవికి పోటీ చేసి పరువెందుకు తీసుకోవాలన్న భావనతోనే శరద్ పవర్ రాష్ట్రపతి రేసు నుంచి తప్పుకున్నట్లు ఎన్సీపీలో చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా జూన్ 15వ తేదీన మమత నిర్వహించిన సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదు. పవార్ వద్దన్న తర్వాత గోపాలకృష్ణ గాంధీ ఫరూఖ్ అబ్దుల్లా పేర్లను మమత ప్రతిపాదించినా వారిపై ఏకాభిప్రాయం కుదరలేదు. మహాత్మా గాంధీ మనవడైన గోపాలకృష్ణ గతంలో 1993 ముంబయి బాంబుదాడుల కుట్రదారు యాకుబ్ మెమొన్ అలియాస్ టైగర్ మెమొకు క్షమాభిక్ష పెట్టాలన్న స్టేట్‌మెంటుతో వివాదాస్పదుడయ్యాడు. ఇటు ఫరూఖ్ అబ్దుల్లా కశ్మీర్ పరిపాలనా హక్కులు భారత్ దగ్గర వుండడం కంటే చైనా దగ్గర వుండడం బెటరన్న స్టేట్‌మెంట్‌లో ఫరూఖ్ అబ్దుల్లా కాంట్రవర్షియల్ పర్సన్ అయ్యాడు. ఇలా దేశ సార్వభౌమత్వానికి భిన్నంగా మాట్లాడిన వారిని దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి హోదాలో ఎలా చూస్తామని పలువురు ప్రశ్నిస్తున్నారు. మమత నిర్వహించిన సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. జూన్ 21వ తేదీన 17 విపక్షాలు మరోసారి ఢిల్లీలోనే భేటీ అవ్వాలని తాజాగా నిర్ణయించాయి. నిజానికి తదుపరి సమావేశం శరద్ పవార్ ఆధ్వర్యంలో ముంబయిలో నిర్వహించాలని తొలుత నిర్ణయించినా.. తాజాగా దానిని న్యూఢిల్లీకి మార్చారు. అయితే.. ఈ భేటీని ఎవరు నిర్వహిస్తారో క్లారిటీ లేదు. ఈలోగా ప్రతి పార్టీ ఎంతో కొంత కసరత్తు చేసి.. ఒకటి రెండు పేర్లతో సమావేశానికి రావాలని.. సమన్వయం బాధ్యతలను చేస్తున్న మమతా బెనర్జీ, మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్ వివిధ పార్టీల నేతలను కోరారు.ఓవైపు అధికార కూటమి తరపున రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తిపై పోటీకి ధీటైన వ్యక్తిని ఎంపిక చేసేందుకు విపక్ష కూటమి ప్రయత్నిస్తుంటే.. మరోవైపు అధికార పక్షం స్వతంత్రం వచ్చి 75 ఏళ్ళు అవుతున్న సందర్భంలో నిర్వహించుకుంటున్న ఆజాదీకా అమృత మహోత్సవం మధ్యలో జరుగుతున్న ఎన్నిక కాబట్టి ప్రతిష్టాత్మకంగా భావించి ఏకగ్రీవానికి సహకరించాలని అధికార పక్షం విపక్షాలను కోరుతోంది. ఈ మేరకు మోదీ ఆదేశాల మేరకు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డాలు.. శరద్ పవార్, మల్లికార్జున ఖర్గే, మమతాబెనర్జీలతోపాటు నవీన్ పట్నాయక్, వైఎస్ జగన్ వంటి నేతలను సంప్రదించారు. అయితే, ఆజాదీకా అమృత మహోత్సవం అంశాన్ని ఈ నేతలు పెద్దగా ఖాతరు చేయలేదని తెలుస్తోంది. ముందుగా అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థి ఎవరో ప్రకటించాలని, అప్పుడు మాత్రమే ఏకగ్రీవం అంశాన్ని పరిశీలిస్తామని విపక్ష నేతలు తేల్చేసినట్లు సమాచారం. విపక్షాల స్పందనను విశ్లేషిస్తున్న వారు.. రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం అవడం దాదాపు అసాధ్యమేనని కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలో గిరిజన మహిళనో, ముస్లిం నేతనే అధికార ఎన్డీయే తరపున రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసే పనిలో పడిపోయారు కమలనాథులు. అయితే, జూన్ 21న విపక్షాల భేటీ తర్వాతనే ఎన్డీయే కూటమి అభ్యర్థిని ప్రకటిస్తారని తెలుస్తోంది. అప్పటిగానీ విపక్షాల వ్యూహంపై క్లారిటీ రాదని, అందుకే జూన్ 21 తర్వాతనే తమ అభ్యర్థిని ప్రకటించే అవకాశం వుందని బీజేపీ నేతలు చెబుతున్నారు.



# 40 శాతం నేరచరితులే

న్యూడిల్లీ, జూన్ 18, :తమను గెలిపించిన ప్రజలకు సేవచేసుకుని ధన్యులం కావాలని దీక్షబూని మరీ అధికారంలోకి వచ్చా మని ప్రజాప్రతినిధులు ఘనంగా చెప్పుకోవడం వింటుంటాం. కానీ చిత్రంగా ఫలానా హత్య వెనుక, లేదా ఫలానా గూండాల దాడి వెనుక ఫలానా ఎమ్మెల్యే, ఫలానా మంత్రి వున్నారని విని తెగ ఆశ్చర్యపోవడమూ చాలా కాలం నుంచి వున్నది. ప్రజల సేవే పరమ ధర్మంగా ప్రచారం చేసి ఎన్నికల్లో గెలిచినవారిలో చాలా మందికి అసలు మానవత్వమే వుండదన్నది తెలియజేసిన సంఘటనలూ జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా చాలామంది నాయకులు, మంత్రులు నేర చరిత్ర కలిగినవారే అని మీడియా బయటపెట్టింది. పెద్దల సభకు విద్యావంతులు, సామాజిక సేవా రంగంలో నిస్వార్థంగా సేవ చేసిన వారిని పార్టీలు ఎంపిక చేసి మరీ పంపుతాయని అనుకుంటాం కానీ పార్టీలకు రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజాస్వామ్య విలువలు పట్టవడనానికి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన సభ్యుల్లో 40 శాతం ఎంపీలకు నేరచరిత్ర ఉందనీ, ఇందులో 12 శాతం ఎంపీలపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయనీ నేషనల్ ఎలక్షన్ వాచ్, అసోసియేషన్ ఫర్ ఎలక్ట్రిక్ రిఫార్మ్స్ (ఏడి ఆర్) తెలి పాయి. వీరిలో ఎక్కువ మంది హత్య, మహిళలపై లైంగిక దాడుల ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొ న్నాయి. అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా దాఖలు చేసిన అఫిడెవిట్లే వారి నేరచరిత్రను వెల్లడిం చడం గమనార్హం. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన 57 మంది సభ్యుల్లో ఏకంగా 23 మంది (దాదాపు 40 శాతం) పై క్రిమినల్ కేసులు వున్నట్లు ఏడిఆర్ తెలిపింది.అలాగే 12 మందిపై (21 శాతం) హత్య, హత్యాయత్నం, దొంగతనం, మహిళలపై నేరాలు వంటి తీవ్రమైన నేర కేసులున్నట్లు కూడా ఏడిఆర్ వెల్లడించింది. పార్టీలవారీగా ఇచ్చిన నివేదక ప్రకారం బిజేపీ నుంచి ఎన్నికైన 22 మంది రాజ్యసభ సభ్యుల్లో 9 మందికి, 9 మంది కాంగ్రెస్ ఎంపీల్లో నలుగురికి, టిఆర్ ఎస్,ఆర్జేడీకి చెందిన ఇద్దరేసి ఎంపీలు, వైసీపీ, డీ ఎంకే, ఏఐడిఎంకే, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), ఎస్‌హెచ్ఎస్, ఇండిపెండెంట్ నుంచి ఒక్కో ఎంపీకి నేర చరిత్ర ఉన్నట్లు ఏడీఆర్ వివరించింది. రాష్ట్రాల పరంగా చూస్తే.. ఉత్తరప్రదేశ్ నుంచి ఆరుగురు, మహారాష్ట్ర, బీహార్ నుంచి నలుగురు, తమిళ నాడు నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ఇద్దరు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, హర్యానా నుంచి ఒక్కొక్కరు చొప్పున రాజ్యసభ ఎంపీలుగా ఎన్నికైనట్లు నివేదిక పేర్కొంది. ఈ నెలలో రాజ్యసభకు ఎన్ని కైన మొత్తం 57 మంది ఎంపీల స్వీయ ప్రమాణ పత్రాల విశ్లేషణ ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ తెలిపాయి. ఈ నివేదికల్లో పేర్కొన్న 57 మంది ఎంపీలలో 23 మంది ఎంపీలు తమపై క్రిమినల్ కేసులున్నట్లు ప్రకటించారని నివేదిక తెలిపింది.కొత్తగా ఎన్నికైన 57 మంది ఎంపీల చర, స్థిరాస్తులను విశ్లేషిస్తూ.. వారిలో 53 మంది (93 శాతం) మిలియనీర్లని తెలిపింది. మొదటి మూడు సంపన్న అభ్యర్థుల్లో టీఆర్ఎస్ ఎంపీ బండి పార్థ సారథి మొత్తం రు. 1,500 కోట్ల ఆస్తితో అగ్రస్థానంలో నిలిచారని నివేదిక పేర్కొంది. రెండవ స్థానంలో ఉత్తరప్రదేశ్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికైన కాంగ్రెస్ మాజీ నాయకుడు కపిల్ సిబల్ నిలిచారు. ఆయన మొత్తం ఆస్తు ల విలువ రు.608 కోట్లకు పై మాటే. ఇక.. పంజాబ్ నుండి కొత్తగా ఎన్నికైన ఆమ్ ఆద్మీ పార్టీ విక్రమ్ జిత్ సింగ్ సాహ్నీ రు. 498 కోట్ల ఆస్తితో మూడవ స్థానంలో నిలిచారు. 2022లో రాజ్యసభకు కొత్తగా ఎన్ని కైన ఎంపీల సగటు ఆస్తుల విలువ రు. 154.27 కోట్లు అని నివేదిక పేర్కొంది.

## కుప్వారాలో హెూరాహెూరీ ఎన్‌కౌంటర్.. ఇద్దరు లష్కరే ఉగ్రవాదుల కాల్చివేత



కుప్వారా: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఆదివారంనాడు జరిగిన హెూరాహెూరీ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. కుల్గాం జిల్లా డీహెచ్ పోర ప్రాంతంలో మరో ఆపరేషన్ జరుగుతున్నట్టు పోలీసులు తెలిపారు. నార్త్ కశ్మీర్‌లోని లోలబ్ ప్రాంతంలో గాలింపు చర్యల అనంతరం కుప్వారాలో జమ్మూకశ్మీర్ పోలీసులు, రాష్ట్రీయ రైఫిల్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు.కాగా, ఎన్‌కౌంటర్‌లో హతమైన ఒక టెర్రరిస్టును లష్కరేతో సంబంధం ఉన్న పాక్ ఉగ్రవాదిగా గుర్తించామని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ విజయ్ కుమార్ తెలిపారు. మరో ఇద్దరు, ముగ్గురు టెర్రరిస్టులు తమ ట్రాప్‌లో చిక్కుకున్నట్టు చెప్పారు. కాగా, కుల్గాంలోని దమ్హాల్ హంజి పోర ఏరియాలో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని, ప్రస్తుతం హెూరాహెూరీ కాల్పులు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఎవరైనా మరణించారా అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# పెద్దలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా..?

65 ఏళ్ల అమ్మ మెట్లెక్కేటప్పుడు ఆయాసపడుతున్నా, 70 ఏళ్ల నాన్న కీళ్ల నొప్పులతో వాకింగ్ మానేసినా, 'పైబడే వయసులో ఇవన్నీ సహజమేలే!' అనుకుంటాం. మనమే కాదు, పెద్దవాళ్లైపోతున్న మన తల్లితండ్రులూ అలానే అనుకుని, సర్దుకుపోతూ ఉంటారు. అయితే పెద్దల పెరిగే వయసునూ, శారీరక ఇబ్బందులనూ కలిపి చూడడం కరెక్టేనా? పెద్దల అవసరాలను గమనిస్తూ, వాటికి తగిన పరిసరాలతో నాణ్యమైన జీవితాన్ని అందించవలసిన బాధ్యత మనది కాదా? అందుకు ఏం చేయాలి? ఎలా నడుచుకోవాలి? చిన్న, మధ్య వయస్కులతో పోలిస్తే, పెద్దల్లో వ్యాధినిరోధకశక్తి తక్కువ. కాబట్టి ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు సోకినప్పుడు, వారిలో లక్షణాలు కనిపించవచ్చు, కనిపించకపోవచ్చు. కాబట్టి పెద్దలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించడం మేలు. అందుకోసం ఏడాదికోసారి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయిస్తూ ఉండాలి.

ఆ పరీక్షలు ఏవంటే...మధుమేహం హైపర్‌టెన్షన్‌కొలెస్ట్రాల్‌గుండె (ఇ.సి.జి, 2డి ఎకొ)కంప్లీట్ బ్లడ్ పిక్చర్ మూత్రపిండాలు, కాలేయంథైరాయిడ్‌క్యాల్షియంఎలక్ట్రొలైట్స్‌అల్ట్రాసౌండ్ స్కానింగ్ కుటుంబ చరిత్రలో కేన్సర్ ఉంటే, 65 ఏళ్ల నుంచే కేన్సర్ స్క్రీనింగ్ ఓ కన్నేసి, కనిపెట్టి...ఒళ్లునొప్పులు, నీరసం లాంటి సమస్యలు పెరిగే వయసులో సహజమేననే అభిప్రాయంలో పెద్దలుంటారు. దాంతో ఇబ్బంది కలుగుతున్నా, తమ అసౌకర్యాల గురించి కుటుంబసభ్యులతో పంచుకోరు. కాబట్టి మాటల సందర్భాల్లో పెద్దలను కొన్ని లక్షణాల గురించి ఆరా తీయాలి. పూర్వం చేయగలిగిన పనులు చేసుకోలేకపోతున్నారా? అనేదీ గమనించాలి. పెద్ద వయసుతో ముడిపడి ఉండే శారీరక అసౌకర్యాల గురించి కొన్ని ప్రశ్నలను అడగాలి.

అడగవలసినవి...మునుపటిలా మెట్లు ఎక్కగలుగుతున్నారా? ఆయాసం, కీళ్ల నొప్పులు లాంటి అసౌకర్యాలు ఉన్నాయా? మలబద్ధకం, నీళ్ల విరోచనాలు, మూత్ర విసర్జన సమస్యలు ఉన్నాయా?

గమనించవలసినవిబరువు తగ్గే ప్రయత్నం చేయకపోయినా, ఆరు నెలల వ్యవధిలో మొత్తం శరీర బరువులో 10శాతం తగ్గుదల కనిపిస్తోందా?ఎముకలు అరగడం మూలంగా ఎత్తు తగ్గుతున్నారా? చిన్న తాకిడికే ఎముకలు చిట్లుతున్నాయా? దైనందిన కార్యకలాపాల్లో ఇతరుల మీద ఆధారపడే తీవ్రత పెరిగిందా?

అసలు కారణం ఆరా...పెద్దల దైనందిన కార్యకలాపాల్లో తేడాలు చోటు చేసుకుంటే, వాటిని చూసీచూడనట్టు వదిలేయకూడదు. ఆ తేడాలకు కారణం కచ్చితంగా ఆరోగ్యానికీ, పెరిగే వయసుకూ ముడిపడి ఉండాలనే నియమం కూడా లేదు. ఉదాహరణకు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతుంటే అందుకు ఆయాసం కారణం కావచ్చు, కీళ్ల నొప్పులు కారణం



కావచ్చు. మెట్లెక్కితే కింద పడిపోతానేమో అనే కారణం కూడా అయి ఉండవచ్చు. మెట్లెక్కేటప్పుడు కలిగే ఆయాసానికి కారణాలు ఊపిరితిత్తుల్లో లేదా గుండెలో ఉండవచ్చు. రక్తహీనత ఉన్నా ఆయాసం తలెత్తవచ్చు. కాబట్టి లక్షణాలకు మూల కారణాన్ని కనిపెట్టి చికిత్స అందించడం అవసరం. కొన్ని సందర్భాల్లో వేరొకరి మీద వీలైనంత తక్కువగా ఆధారపడుతూ దైనందిన జీవితాన్ని నాణ్యంగా గడపగలిగేలా పెద్దలకు కౌన్సెలింగ్ కూడా అవసరం పడవచ్చు. ఇలాంటి సందర్భాల్లో రీహ్యాబిలిటేషన్ తోడ్పడుతుంది.

ప్రకృతిసిద్ధ పోషకాలే ప్రధానంపెద్దలకిచ్చే ఆహారం పోషక ప్రధానంగా ఉండాలి. ధాన్యాలు (అన్నం, గోధుమలు, రాగులు మొదలైనవి) ఎక్కువగా ఇవ్వాలి. పాలిష్ పట్టిన పదార్థాలు, నిల్వ ఉండే పదార్థాలు ఇవ్వకూడదు. తాజాగా వండినవి తినిపించాలి. పెద్దల్లో పోషకాల శోషణ తక్కువ. కాబట్టి కొన్ని సప్లిమెంట్లు కూడా ఇవ్వవలసి ఉంటుంది. విటమిన్ డి, క్యాల్షియం తప్పనిసరి. ఐరన్, మల్టీ విటమిన్ టాబ్లెట్లు తప్పనిసరి కాకపోయినా, కొందరికి అవసరం ఉండవచ్చు. సరిపడా ద్రవాహారం తీసుకోవాలి. మైదాతో తయారైన బిస్కెట్లు, బేకరీలో తయారైన పదార్థాలు, నూనెలో ముంచి వేయించినవి, అదనంగా ఉప్పు కలిపిన చిప్స్, నిల్వ పచ్చళ్లు లాంటివి పెద్దలకు ఇవ్వకూడదు. వీటికి బదులుగా ఇంట్లో వండే పదార్థాలన్నీ మితంగా తినిపించవచ్చు. అయితే పెద్దల ఆరోగ్య పరిస్థితులకు తగ్గట్టు, వైద్యులు సూచించే ఆహార నియమాలను తప్పక పాటించాలి. హైపర్‌టెన్షన్ ఉంటే ఉప్పు తగ్గించాలే తప్ప మానేయకూడదు. పెరుగన్నం, మజ్జిగలో ఉప్పును కలుపుకోకూడదు. ఉప్పు ఎక్కువగా ఉండే పచ్చళ్లు ఇవ్వకూడదు. స్నాక్స్‌గా అన్ని రకాల పండ్లు తినిపించవచ్చు.

పెద్దల్లో మానసిక మార్పులు60 ఏళ్లకు చేరుకున్న పెద్దలు ఎదుర్కొనే 'లోటులు' ఎక్కువగా ఉంటాయి. మునుపటి ఉద్యోగం ఉండదు. స్నేహితులనూ కోల్పోతారు. కొందరు జీవిత భాగస్వామినీ కోల్పోతారు. చదువులు, ఉద్యోగాలపరంగా పిల్లలు దూరమైపోతారు. ఈ పరిస్థితులన్నీ పెద్దల మనసు మీద ప్రభావం చూపిస్తాయి. దాంతో పెద్దల్లో మానసిక కుంగుబాటు, ప్రవర్తనలో మార్పులు చోటు చేసుకోవచ్చు. ఇలాంటి మార్పులు పెద్దల్లో చోటు చేసుకోకుండా ఉండాలంటే, కుటుంబసభ్యులు చేదోడువా దోడుగా ఉండాలి. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ కాలక్షేపం కలిగే పనుల్లో పెద్దలను నిమగ్నం చేయాలి. మనవళ్లు, మనవరాళ్లను స్కూల్లో దింపడం, చిన్నా చితకా బజారు పనులు చేయడం, గార్డెనింగ్ లాంటి పనులతో పెద్దలను ఎంగేజ్ చేయడం అవసరం.

గదికే పరిమితం చేయకూడదుసాధారణంగా పెద్దలు రోజులో ఎక్కువ సమయం వారి గదికే పరిమితమై, అవసరమైతేనే తప్ప కుటుంబసభ్యులతో కలవరు. ఇంట్లో ఇలాంటి వాతావరణం సరి కాదు. పెద్దలు వాళ్లు చేయగలిగే ఏ పనినైనా కుటుంబసభ్యులు ప్రోత్సహించి, వీలైనంతగా వాళ్లను చురుగ్గా ఉంచాలి. వాళ్లు చేయబోయే పనులకు అడ్డు చెప్పడం సరి కాదు. పిల్లలు ఎలా అర్థం చేసుకుంటారో, ఏమనుకుంటారో అనే అనుమనాలు, భయాలు కూడా పెద్దల్లో ఉంటాయి. దాంతో చాలా ఆలోచనలు, అభిప్రాయాలనూ మనసులోనే దాచేసుకుంటూ ఉంటారు. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే కుటుంబసభ్యులు పెద్దలతో ప్రేమగా మసలుకుంటూ, వాళ్లతో సమయాన్ని గడుపుతూ ఉండాలి.

పెద్దలకు శిక్షణఅత్యవసర పరిస్థితి తలెత్తితే, ఎవర్ని సంప్రతించాలో, ఎలా నడుచుకోవాలో పెద్దలకు శిక్షణ ఇవ్వడం అవసరం. అన్ని సమయాలూ ఒకేలా ఉండవు. కాబట్టి పిల్లలకు దూరంగా ఉండే పెద్దల విషయంలో, ఫోన్ చేసిన వెంటనే స్పందించే వ్యక్తులను వాళ్లకు అందుబాటులో ఉంచాలి. మొబైల్ ఫోన్, కంప్యూటర్ వాడడం నేర్పించాలి.

అది చాదస్తమేనా?పెద్దల్లో చాదస్తం ఎక్కువ అనుకుంటూ ఉంటాం. అయితే ఆ చాదస్తం లేదా చెప్పిందే పదే పదే చెప్పే వారి ధోరణి రీజనబుల్‌గా ఉంటే, అంతగా పట్టించుకోకూడదు. మొండితనం, చీకాకుపడడం, కోపం తెచ్చుకోవడం లాంటివి పైబడే వయసులో పెద్దల్లో కనిపించే అత్యంత సహజమైన లక్షణాలు. ఆ ధోరణిని కుటుంబసభ్యులు అలవాటు చేసుకోవాలి. అలా కాకుండా అసాధారణంగా, అసహజంగా ప్రవరిస్తుంటే వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి.

ఇంట్లో సౌకర్యాలు ఇలా...కాళ్లు జారకుండా యాంటీ స్లిప్పరీ ఫ్లోరింగ్, పట్టుకుని నడవడానికి గోడలకు గ్రాబర్స్ ఏర్పాటు చేయాలి. టాయిలెట్ సీట్ పెద్దలకు సౌకర్యంగా ఉండేటంత ఎత్తులో ఏర్పాటు చేయాలి. బెడ్ వారికి సౌకర్యమైన ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. కాలు జారిపడే వీలుండే కార్పెట్లను ఇంట్లో లేకుండా చూసుకోవాలి. పెద్దలకు కంటిచూపు తగ్గుతుంది. కాబట్టి వాళ్లు తిరిగే చోట సరిపడా లైటింగ్ ఉండే ఏర్పాట్లు చేయాలి. స్విచ్ బోర్డులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పెద్దల గదిలో గాలీ, వెలుతురూ ధారళంగా ఉండేలా చూసుకోవాలి. మందులు, పుస్తకాలు లాంటి వాటి కోసం గదిలో ఏర్పాట్లు ఉండాలి. పెద్దల గదిలో గోడ గడియారం, క్యాలెండర్ ఉండాలి.

కాంప్రిహెన్సివ్ జేరియాట్రిక్ అసెస్‌మెంట్పెద్దల్లో ఆరోగ్య సమస్యలు తీవ్రమై, మంచానికే పరిమితమైపోయే పరిస్థితి రాకుండా ఉండాలంటే ఆరోగ్యపరమైన అసౌకర్యాలను గమనిస్తూ, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ ముమ్ముందు వాళ్లను ఇబ్బంది పెట్టబోయే సమస్యలను గుర్తించాలి. అందుకు కాంప్రిహెన్సివ్ జేరియాట్రిక్ అసెస్‌మెంట్ తోడ్పడుతుంది. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక, పర్యావరణపరమైన అంశాలన్నిటి ఆధారంగా పెద్దల అవసరాలు, సమస్యలు, ఇబ్బందులను అంచనా వేసి, వాటికి తగిన చికిత్స ప్రణాళికను అనుసరించాలి.

# కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఆమరుడైన దామెరా రాకేష్ కు సంతాపం



కోరుట్ల, జూన్ 19 ( ప్రజాపాలన ప్రతినిధి):యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పిలుపు మేరకు మరియు రాష్ట్ర పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణ రావ్ మరియు కోరుట్ల యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రేవేశపెట్టిన అగ్నిపథ్ స్కీమ్ పై గత 3 ఏళ్ళుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులు అందరూ కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ స్టేషన్లో నిరసన తెలియజేస్తున్నాడగా పోలీస్ కాల్పులో ఆమారుడైన దామెరా రాకేష్ వరంగల్ వాసి మృతికి సంతాపంగా కోరుట్ల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోనీ కొత్త బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర మృతి చెందిన దామెరా రాకేష్ ఫోటోలు ప్రదర్శిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్మీ అగ్నిపథ్ వల్ల ఉద్యాగాలు ఇవ్వడం కాదు యువతను నిరుద్యోగులుగా మారుస్తుంది. సైన్యంలోకి తీసుకున్న వారిలో కేవలం 25% మందిని మాత్రమే రెగ్యులర్ చేస్తారు. మిగతా 75% మంది పరిస్థితి ఏమిటి? సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ఆర్మీ విద్యార్థులు నిరసన తెలుపుతున్న సమయంలో పోలీస్ తుటాలకు బలియైన దావెర రాకేష్ అమారుడైనడు. అయన కుటుంబాన్ని ఆదుకోవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నది. వీరికి తక్షణవే కోటి రూపాయలు మరియు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం పక్షాన డిమాండ్ చేశారు.

## పూజలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్..



తల్లాడ(కల్లూరు), జూన్ 18 (ప్రజాపాలన న్యూస్):కల్లూరు పట్టణంలో రామనగర్ వీధిలో బత్తుల దుర్గారావు,గండికోట గురవయ్య నివాస ప్రాంగనాలలో ఏర్పాటు చేసుకున్న ఉప్పలమ్మ,ఎల్లమ్మ తల్లి పవిత్ర పూజ కార్యక్రమాల్లో జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వడ్డెరరాజు సంఘం జిల్లా అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,బత్తుల రామారావు,గండికోట కృష్ణ,చిన్నా,గోవర్ధన్, బొడ్డు ప్రసాద్ గౌడ్, కంభంపాటి వెంకయ్య నాయుడు మరియు మట్టా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# యోగా డేని విజయవంతం చేయాలి



మంచిర్యాల టౌన్,జూన్ 19,ప్రజాపాలన : యోగా డే ని విజయవంతం చేయాలని ఈనెల 21న నిర్వహించబోయే ఎనిమిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు ఉదయం మంచిర్యాల బాయ్స్ మైదానం నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు వాక్ ఫర్ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్నేషనల్ యోగా డే ఆహ్వాన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఓం అష్టోత్తర యోగా పీఠ్, స్వామి వివేకానంద యోగ ట్రస్ట్, భగవద్గీత ధ్యానమండలి, మైత్రి యోగా సెంటర్, గరిమిల్ల వాకర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్,ఫిట్నెస్ సెంటర్,మంచిర్యాల వాకర్స్ క్లబ్ మొదలగు యోగా సంస్థలూ పాల్గొని ఇంటర్నేషనల్ యోగ డే అంతర్జాతీయ యోగ దినోత్సవం జూన్ 21 మంచిర్యాల బాయ్స్ మైదానంలో ఉదయం 6 నుంచి 7.30 వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. తదనంతరం యోగా సభ్యులు బెల్లంపల్లి చౌరస్తా యందు వివిధ యోగాసనాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, యోగా గొప్పతనాన్ని తెలియజేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొర్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


# యువతకు అన్యాయం చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గోరి కడతాం

### ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మద్దోజు శ్రావణ్ కుమార్



బోనకల్, జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను రోడ్డు పాలు చేస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ్ కుమార్ అన్నారు . మండలంలోని రాయన్న పేట అమరజీవి తూముప్రకాష్ భవనంలో ఆదివారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం చిల్లిముంత మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్య అతిథి గా ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను రోడ్డు పై నిలబెట్టారని, కేంద్రం అగ్నిపధ్ పేరుతో యువత ను తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే లు ఆదాని, అంబానిలకు ధారాదత్తం చేసి యువతకు ఉపాధి లేకుండా చేసే ప్రయత్నం కేంద్రం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తొత్తుగా వ్యవరిస్తూ సింగరేణి, అర్టిసి వంటి సంస్థలను కూడా ప్రవైట్ పరం చెయ్యడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. యువతకు అన్యాయం చేస్తే ఏఐవైఎఫ్ సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతుందని, గ్రామ గ్రామాన యువతను చైతన్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గోరి కడతాం అని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి ఆనందరావు, సిపిఐ సహాయ కార్యదర్శి ఆకెన పవన్, అమర్నాధ్, ఈశ్వర్, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్య సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాలి

### ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు



బోనకల్, జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లో వైద్యుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గ్రామీణ వైద్య సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ బోయినపల్లి శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో ఆదివారం జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం షేక్ ఖాసీం ఎస్వీ రామారావు అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంసీ బిల్లుతో గ్రామీణ వైద్యులకు ఒరిగేదేమీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు.గ్రామీణ వైద్యులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలంటే రాబోయే రోజుల్లో గ్రామీణ వైద్య సంఘాలన్నీ ఏకమై బలమైన ఉద్యమాలు పోరాటాలు చేస్తేనే సమస్యలు పరిష్కారమౌతాయని గుర్తుచేశారు. గ్రామాల్లో పేదప్రజలకు అతి తక్కువ ఖర్చుతో రవాణా సౌకర్యం లేని గ్రామాల్లో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యుల తలరాతలు మారడం లేదని వాపోయారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ మండల అధ్యక్ష,కార్యదర్శులు కిషోర్, శీవ, సీనియర్ నాయకులు కొంగర గోపి, ముజీబ్ ఎర్రుపాలెం మండలద్యాక్షుడు పుల్లారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి గండరాపు రామారావు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా, అక్కినపల్లి నాగేశ్వరరావు, సైదులు, శ్రీరాములు , అంజి ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ మార్కెట్ యార్డు లోకి తరలింపు



మధిర ప్రజాపాలన ప్రతినిధి జూన్ 19మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల కూరగాయల మార్కెట్ మరియు రైతు బజార్ను మార్కెట్ యార్డ్ ఆవరణలోకి తరలిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి ఆదివారం విలేకరులకు తెలిపారు. రైతు బజార్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఐదు కోట్ల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మించడం జరుగుతుందని ఆమె తెలిపారు. సమీకృత మార్కెట్ పూర్తయ్యేవరకు మధిర మార్కెట్ యార్డు వద్ద రైతు బజార్ కూరగాయల మార్కెట్ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు మరియు మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని ఆమె పేర్కొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం వడ్డెర కాలని(శివాజీ నగర్) గ్రామానికి చెందిన బోదాసుమహేష్ కు సి.ఎం సహాయనిధి నుండి 46,500 రూ.ల మంజూరైన ఆ చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన క్యాంప్ఆఫీసులో మహేష్ కు అందజేశారు.

# 21న మినీ జాబ్ మేళా

మంచిర్యాల టౌన్, జూన్ 19, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 21న మినీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వెంకటరమణ తెలిపారు. స్థానిక ఐటీఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్, జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలు ఫొటో, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.

## సభ్యత్వ నమోదు లో ప్రథమ స్థానంలో నిలవాలి : రావుట్ల సత్యనారాయణ



బోనకల్, జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు లో బోనకల్ మండలం ప్రథమస్థానంలో నిలవాలని మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామ అధ్యక్షుడు బందం హుస్సేన్ మండల ఉపాధ్యక్షుడు బంధం రంగయ్య లకు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని, తెలుగుదేశం పార్టీ నూతనంగా తెలుగుదేశం కార్యకర్తల కోసం ప్రారంభించిన ఆరోగ్య భరోసా పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకున్న వారికి రాయితీ ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బంధం అనిల్, బంధం రంగయ్య,బంధం హుస్సేన్, సంఘపు బుచ్చిబాబు,రామారావు,జడ్డ కృష్ణ, బొడ్డు పల్లి రామారావు,షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో యూరో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్ చేతన



మేడిపల్లి, జూన్19 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడ డివిజన్లోని రవీంద్ర నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన యూరో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. హబ్సిగూడలో యూరో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూరో కిడ్స్ ప్లే స్కూల్ నిర్వాహకులు వినోద్ రెడ్డి, నలనీ రెడ్డి, ఓ యూ సిఐ రమేష్, కుషాయిగూడ సిఐ మన్మోహన్, మాజీ ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం రెడ్డి, రవీందర్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిద్దిక్, టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



మధిర జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాల్టీ పరిధిలో ఆదివారం నాడు పట్టణంలోని 15 వార్డులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆ వార్డు కౌన్సిలర్ కోన ధని కుమార్ తెలిపారు. ఆదివారం వార్డులో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగును రాజమండ్రి నుంచి ప్రత్యేకంగా కూలీలను తీసుకొని వచ్చి తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే వారిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సహకారంతో వార్డులో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ట్లు ఆయన తెలిపారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## జై ఆంధ్ర ఉద్యమం పివి

***డీఓఎల్ తర్వాత బీఓఎల్ 1972-74:***

డీఓఎల్ పూర్తయ్యేసరికి బీఓఎల్ చదువు తప్ప ఉద్యోగం రాదు అనే దశ వచ్చేసింది. బీఓఎల్ పూర్తయ్యేసరికి తెలుగు పండిట్ ట్రైనింగ్ చేస్తే తప్ప ఉద్యోగం రాదనే దశ. తెలుగు పండిట్ ట్రైనింగ్ చేసిన తర్వాత పైరవీలు, లంచాలు ఇస్తే తప్ప ఉద్యోగం దొరకదనే దశ. ఆనాటి సామాజిక పరిణామాల్లో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు ఇవి. తొలుత డీఓఎల్‌కు ముందు ఎంట్రన్స్ పాసయిన వారికే తెలుగు పండిట్ ఉద్యోగాలు వచ్చేవి. నెలకు 96 రూపాయల జీతం వచ్చేది.

అప్పుడు పోచంపాడు ప్రాజెక్టు తాలూకు కెనాల్ పనులు సాగుతున్నాయి. ధర్మపురిలో వారికి సంబంధించిన క్యాంపు ఏర్పాటు చేశారు. ఇంజినీర్లు, ఉద్యోగులు పెరిగారు. పత్రికల సర్క్యులేషన్ పెరిగింది. ధర్మపురిలో అలా వ్యాపారం పెరగడం మొదలైంది. కొందరు మిత్రులు కిరాణా షాపులు పెట్టుకున్నారు. బీడీ కంపెనీ నడిపిస్తూ డైలీ పేపర్ ఏజెన్సీ చూసుకుంటూ సాయంత్రం కాలేజికి వెళ్తూ కవి సమ్మేళనాలు వగైరా నిర్వహించుకునే వాళ్లం. డబ్బులకు ఇబ్బంది అయినప్పుడు నా గ్రంథాలయంలోని పుస్తకాలను ఏదో ఒక ధరకు అమ్మేసేవాన్ని.

***సాహిత్య సమావేశాలు***

యువభారతి వాళ్లు రెగ్యులర్‌గా కరస్పాండెన్స్‌తో స్పందిస్తుండేవారు. సుధామ, తాళ్లపల్లి మురళీధర్ గౌడ్, అనుముల కృష్ణమూర్తి మొదలైన వారి ఉత్తరాలతో పాటు ప్రాచీన సాహిత్యంపై వారు నిర్వహించే ప్రసంగాల పుస్తకాలు ఎంతో ఆకర్షించేవి. ఎమ్.శేషాచలం అండ్ కో వాళ్లు ఎమెస్కో పాకెట్ బుక్స్ పేరిట రెండు రూపాయలకు ఒకటి చొప్పున నెలకు నాలుగు నవలలు విడుదల చేసేవారు. పత్రికల కోసం ఎదురు చూసినట్లుగా వాటికోసం ఎదురు చూసేవాళ్లం. ధర్మపురిలో కవిసమ్మేళనంలో భాగంగా అనేక కవితలు రాశాను. నా నిరుద్యోగం గురించి రాసిన కవిత యువభారతి సంస్థ వాళ్లు 1973లో అచ్చు వేసిన 'ఉషస్సు' అనే సంకలనంలో చేరింది. ఆ కవితను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ ఆంధ్రజ్యోతి వారపత్రికలో సమీక్షించారు.

"విశ్వవిద్యాలయ కోడిపెట్ట
గ్రాంటుతౌడు బుక్కుతోంది
కాలమనే రాతిపైన
డిగ్రీ గుడ్డు పెడుతోంది" అని మొదలై ...
నిరుద్యోగం కొర్రాయి
కర్రఇల్లు కాల్చుతోంది
దారిద్ర్యం రైలు కూత
చావు స్టేషన్ తెలుపుతోంది" అని ముగుస్తుంది ఆ కవిత.

రోజులు గడుస్తున్న కొద్దీ ఉద్యోగం రావడంలేదు. వయస్సు పెరుగుతున్నది. చాలామందికి ఉద్యోగాలు వచ్చాయి. పెళ్లిళ్లు అవుతున్నాయి. మనకు ఉద్యోగం ఎప్పుడు రావాలి. పెళ్లి ఎప్పుడు జరగాలి. ఉద్యోగం రాకపోతే పెళ్లి చేసుకోకూడదా! ఉద్యోగం లేనోల్లంతా పెళ్లిళ్లు చేసుకోవడంలేదా! ఏ వయస్సుకు ఆ ముచ్చట! 24 ఏళ్ళు దాటితే పెళ్లిళ్లు కావట! చాలామందికి 18 ఏళ్ళకే పెళ్లిళు అయిపోయినై. సహదేవ్‌కు, రాజనర్సయ్యకు, ఆనందంకు 1966, 67లలోనే పెళ్లిళ్లు అయిపోయినై. పైడిమడుగు రాజిరెడ్డి, స్వామిరెడ్డికి కూడా పెళ్లిళ్లు అయిపోయినై అని దాసరి రామస్వామి, ప్రభాకర్, మారుతి తదితర మిత్రులం చర్చించుకుంటూ ఉండేవాళ్ళం. సంబంధాలు వచ్చినప్పుడు మాత్రం పైకి గంభీరం, ఉద్యోగం వచ్చినంక పెళ్లి అని చెప్పేవాళ్ళం. అమ్మ నాకోసం సంబంధాలు చూసినప్పటికి కూడా ఇలాగే చెప్పేవాడిని. మరోవైపు ఉద్యోగం రావడంలేదు. వయస్సు పెరుగుతున్నది. చిన్నమ్మ కొడుకు తమ్ముడు దేవయ్యకు ఎప్పుడో పెళ్ళి అయిపోయింది. మా అన్న మంచిగుంటే నన్ను చదివించేది. పెళ్ళి కూడా తొందరగయ్యేది అని మనసులో ఎన్నో రకాల భావాలు కలుగుతుండేవి. సహదేవ్ భాగ్యం వదినమ్మను జగిత్యాల వచ్చి తీసుకుని వచ్చి, ధర్మపురిలో కాపురం పెట్టాడు. నాక్కూడా వంట చేసిపెట్టవచ్చు అని ఆశించాను. ఈ వంటలు చేయడం కష్టమై భాగ్యమ్మ వదిన కొద్దిరోజులకే తిరిగి జగిత్యాలకు వెళ్ళిపోయింది. సహదేవ్, నేను కలిసి వంట చేసుకునేవాళ్ళం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# పూర్తి కాని వంతెన-తప్పని తిప్పలు



హైదరాబాద్ 19 జూన్ ప్రజాపాలన: వర్షాకాలం వచ్చినా పూర్తి కాని మంతపురి వంతెన నిర్మాణం పనులు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామ సమీపంలో రహదారులు మరియు భవనాల శాఖ కు సంబంధించిన వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు సంబంధిత గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఆలేరు నుండి అమ్మనబోలు కు వెళ్ళే రోడ్డు మీద మంతపురి గ్రామ సమీపంలో వంతెన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం సిమెంట్ స్లాబ్ వేయడానికి ఇనుప కడ్డీ లను పరిచి నారు. చాలా కాలంగా వర్షాకాలం వచ్చిందంటే చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బహదూర్ పేట, మంతపురి, ఇక్కుర్తి, శర్బనాపురం,మాటూరు, జిలాల్ పురం మరియు మోటకొండూరు తదితర గ్రామాలను కలిపే రోడ్డు. మంతపురి గ్రామ సమీపంలో వంతెన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసినట్లైతే సంబంధిత గ్రామాల ప్రజలకు రవాణాసౌకర్యం సులభంగా ఉంటుందన్నారు. వానాకాలం సమీపించినా వంతెన నిర్మాణం పనులు పూర్తి కాలేదు. ఈ సంవత్సరంలో కూడా సంబంధిత గ్రామాల ప్రజలకు తిప్పలు తప్పవు అని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ వెంటనే వంతెన నిర్మాణం పనులు వేగవంతం చేసి ప్రజలకు రవాణాసౌకర్యం కలిగించాలని పలువురు కోరుతున్నారు.

# బీజేపీ పార్టీకి విరాళాలు సేకరించాలి



ఇబ్రహీంపట్నం జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని పద్మావతి కన్వెన్షన్ హాల్ నందు భారతీయ జనతా పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షుడు బూడిద నర్సింహారెడ్డి, దండే శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.జూలై 3న భారత ప్రధాని నరేంద్రమోడీ భాగ్యనగరానికి వస్తున్న సందర్భంగా జన సమీకరణానికి శక్తి కేంద్ర ఇన్చార్జిల బూత్ అధ్యక్షులు నరేంద్ర మోడీ పథకాలు వివరిస్తూ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సభకు అయ్యే ఖర్చు బూత్ అధ్యక్షులు నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్క కార్యకర్త సభకు జరిగే ఖర్చును ఆర్థిక సాయం చేయాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ పో రెడ్డి అర్జున్ రెడ్డి ముత్యాల భాస్కర్ జక్కా రవీందర్ రెడ్డి పెన్నా యాదగిరిరెడ్డి శ్రీకాంత్ రావుల మల్లేష్ వేణుగోపాల్ రెడ్డి,

## బండి పార్థసారథిరెడ్డి, దాసురావు స్నేహబంధం



తల్లాడ, జూన్ 19 (ప్రజా పాలన న్యూస్): ఒకరు రాజ్యసభ సభ్యులు.. మరొకరు తల్లాడ మండల టిఆర్ఎస్ పార్టీలో కీలక నేత. వారిరువురు చదువుకునే రోజుల్లో మంచి ఫ్రెండ్స్. ఇరువురు ఇప్పటికీ నిత్యం ఫోన్ లో బాగోగులు సంభాషించుకునే వారే. కానీ వారి ఇరువురి కలయిక రానే వచ్చింది. ఒకరు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లాకు వచ్చిన బండి ర్థసారథి రెడ్డి కాగా మరొకరు తల్లాడ మండలం లోని కలకొడిమ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ జోనల్ చైర్మన్, తల్లాడ జడ్పిటిసి ప్రమీల భర్త దిరిశాల దాసురావు. శనివారం రాత్రి ఖమ్మంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డిలకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం నుండి భారీగా ప్రజలు హాజరయ్యారు. తల్లాడ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, జడ్పీటీసీ ప్రమీల అభినందన సభకు వెళ్లారు . ఈ సందర్భంగా సభ ముగిసిన తర్వాత ఇరువురు ఫ్రెండ్స్ బండి పార్థసారథి రెడ్డి, దిరిశాల దాసురావు ఒకరినొకరు కలుసుకుని ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా పక్కన ఉన్న ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వారు ఇరువురి స్నేహాన్ని పలకరిస్తూ ఛలోక్తులు వేసుకున్నారు.

## ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ రైతు రచ్చబండ కార్యక్రమం



ఇబ్రహీంపట్నం జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు పింఛన్లు.. రేషన్ కార్డులు..డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మోసం చేస్తున్న టి అర్ స్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో గుణపాఠం తప్పదు.మల్ రెడ్డి రంగారెడ్డిఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ . వచ్చే 12 నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని..రైతులకు బడుగు బలహీన వర్గాల మహిళలకు యువకులకు విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.నిరుద్యోగులకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా,మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకుండా,రైతులకు రుణమాఫీ చేయకుండా,ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తూ కుటుంబ పాలన కొనసాగిస్తున్నా కేసీఆర్ గారికి గట్టి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు ని రాజు చేస్తామని,రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని,ప్రతి ఉపాధి కూలీ కి కాంగ్రెస్ పార్టీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని,భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రైతుబంధు అమలు చేస్తామని,ప్రజలకు ఇబ్బందిగా ఉన్నా ధరణి వ్యవస్థని ఎత్తివేసి నూతన రెవెన్యూ చట్టం తీసుకొస్తామని చెప్పారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు..గుర్నాథ్ రెడ్డి..చిలుక మధుసూదన్ రెడ్డి..స్థానిక ఎంపిటిసి పిట్టల అనసూయ సీతయ్య..వెదిరే యోగేశ్వర్ రెడ్డి జడల రవీందర్ రెడ్డి..కొండ్రు ప్రవీణ్..మంకాల కరుణాకర్ తో పాటు స్థానిక నాయకులు గుత్తా రాజశేఖర్ రెడ్డి,యాదిరెడ్డి,తాళ్ల కృష్ణ,గుడ్డేటి రవి,ధనలక్ష్మి,నాగరాజు,జగదీష్,కాశీపతి,రాజు,సాయి,బాలకృష్ణ,నాగేశ్ శ్రీకాంత్,అరుణ్ యాదవ్,భరత్,శ్రీకాంత్ తో పాటు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది కుమారుడు నిశ్చితార్థం.. పలువురు ప్రముఖులు హాజరు



మధిర జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి జగ్గయ్యపేటలో మధిర ప్రముఖ సీనియర్ న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు కుమారుడు ఆదివారం నాడు నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరావు , మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ రాఘవరావు ,పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ప్రముఖులు ప్రముఖ సీనియర్ న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు కుమారుడు నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబుఈ కార్యక్రమంలో టీఆరెఎస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు , కటికల సీతరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీ ఆర్ ఎస్ పార్టీ లో పలువురి చేరికలు...



ప్రజాపాలన, కొడంగల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్లో చేరుతున్నట్లు పార్టీ యువ నాయకుడు టి.సాయిలు అన్నారు. గురువారం కొడంగల్ మండల పరిధిలోని చిన్న నందిగామ బుర్జీఖాన్ పల్లి గ్రామాలకు చెందిన దాదాపు మంది కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు పార్టీ యువనాయకులు టీ సాయిలు పీఏసీఎస్ చైర్మన్ బి వినోద్కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో టీఆర్ఎస్లో చేరారు. అనంతరం కొడంగల్లో జరిగిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సభకు బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ జిల్లా ట్రైనింగ్ అసెంబ్లీ సమావేశానికి హాజరైన అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి




హైదరాబాద్ 19 జూన్ ప్రజాపాలన: వివిధ జిల్లాల నుంచి రోటరీ జిల్లా ట్రైనింగ్ అసెంబ్లీ 2022-23 కు రోటరీ గవర్నర్ లు మరియు సభ్యులు వచ్చారు. హైదరాబాద్, గచ్చిబౌలి, షేరటన్ హెూటల్ లో ఆదివారం నాడు జరుగుతున్న రోటరీ జిల్లా ట్రైనింగ్ అసెంబ్లీ 2022-23 కు వివిధ జిల్లాల నుంచి రోటరీ క్లబ్ గవర్నర్ లు రొటేరియన్ సభ్యులు హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి మరియు వారి బృందం హాజరు అయ్యారు.

# టీ.ఆర్.ఎస్ లో భారీ చేరికలు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని బ్రాహ్మణపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి సంపతీశ్వర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, టీ.ఆర్.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర సమితి( టిఆర్ఎస్ ) పార్టీలో చేరారు.మాజీ ఉప సర్పంచ్ లింగాల రవీందర్ గౌడ్, మాజీ వార్డు మెంబర్లు మర్రి రంగారెడ్డి, జల్ల రాములు, కర్ని అశోక్, కర్ని జంగయ్య, సంగి రమేష్, సీనియర్ నాయకులు పాండు చారి, కామటి ప్రభాకర్, ఎడ్ల కొండల్ రెడ్డి, చిప్పలపల్లి జంగారెడ్డి, సంరెడ్డి నారాయణ రెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎడ్ల రాంరెడ్డి, ఏనుగు శ్రీధర్ రెడ్డి, కృషా చారి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువజన నాయకులు తదితరులు భారీ ఎత్తున టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## కోరుట్ల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కోరుట్ల, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణంలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు రాహుల్ గాంధీ ప్రతి క్షణం, ప్రజల కోసం వేసే ప్రతి అడుగు శ్రేయస్సు కోసమే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .


## ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు



ఇబ్రహీంపట్నం, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): మండలం లోని వర్ష కొండ గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలు పిల్లాపాపలు చల్లగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని వర్షాలు బాగా కురవాలని పెద్దమ్మ తల్లి కి డిజె చప్పట్లతో పోతురాజుల విన్యాసాలు తో అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, ఉపసర్పంచ్ మంగిలిపల్లి లక్ష్మణ్ , ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి , ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, నాయకులు జెడి సుమన్, కంతం రమేష్, ఏడు సంఘాల ముదిరాజ్ సభ్యులు మరియు ముదిరాజ్ యూత్ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.



# ప్రభాస్ సినిమా కోసం సరికొత్త ప్రచారం!



ప్రభాస్ హీరోగా ఇటీవల 'రాధే శ్యామ్' సినిమా వచ్చింది. మార్చి 11వ తేదీన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. యూవీ క్రియేషన్స్ – టి సిరీస్ వారు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకి రాధాకృష్ణ కుమార్ దర్శకత్వం వహించాడు. పూజ హెగ్డే కథానాయికగా అలరించిన ఈ సినిమా జాతకాల చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమాలో హీరోకి జ్యోతిష్కుడుగా ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రతిష్ఠలు ఉంటాయి. సినిమా ఆరంభంలోనే ఇందిరాగాంధీ చేయిచూస్తాడు. ఈ సినిమాలో హీరో చెప్పిన జాతకం ఎక్కడా తప్పదు .. ఒక్క క్లైమాక్స్ లో తప్ప. అక్కడ మన జీవితం మన చేతి రేఖల్లో కాదు .. మన చేతల్లో ఉంటుందని దర్శకుడు చెబుతాడు. హీరోను జాతకాలు చెప్పేవాడిగా చూపించి చివరి వరకూ జాతకాలపై నమ్మకం కలిగిస్తూ వచ్చిన దర్శకుడు చివర్లో ఇలా తేల్చడంతో ఆడియన్స్ అయోమయానికి లోనయ్యారు. ఇక్కడ క్లారిటీ లోపించడమే సినిమా దెబ్బతినడానికి ప్రధానమైన కారణమైందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాంటి ఈ సినిమాను ఆ తరువాత ఓటీటీలో వదిలారు. అయితే అక్కడ కూడా అంతంత మాత్రం ఫలితాన్నే రాబట్టింది. ఇక ఇప్పుడు ఈ సినిమా ప్రసార హక్కులను జీ తెలుగువారు దక్కించుకున్నారు. ఈ నెల 26వ తేదీన ఈ సినిమా జీ తెలుగులో ప్రసారం కానుంది. దాంతో ఛానల్ వారు కొత్త ప్రచారానికి తెర తీశారు. 'భీమవరం'లో రాధేశ్యామ్ థీమ్ పార్క్ ను ఏర్పాటు చేశారు. సినిమాలోని ముఖ్యమైన ఘట్టాలతో కూడిన దృశ్యాలతో ఈ థీమ్ పార్క్ ను సెట్ చేశారు. ఈ నెల 26వ తేదీన ఈ సినిమా ప్రసారం కానుందనే విషయాన్ని జనంలోకి తీసుకుని వెళ్లడానికి ఒక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. 'రాధేశ్యామ్' భారీ బడ్జెట్ తో నిర్మితమైన సినిమా. బలమైన కథాకథనాలు లేకపోవడం .. పాటల్లో పస లేకపోవడం వలన ఆ సినిమా దెబ్బతింది. ఓటీటీలో కూడా ఈ సినిమా అందుబాటులో ఉంది. ఇక ఓటీటీ సౌకర్యం అందుబాటులో లేనివారు టీవీలో చూసే అవకాశం ఉంది. టీవీలో చూడవలసి వచ్చేసరికి ఫ్లాపు .. హిట్ అనే విషయాలను ఆడియన్స్ ఎక్కువగా పట్టించుకోరు. ఇక ఫలానా ఛానల్ లో ఫలానా రోజున రానుందనే విషయం గుర్తుండాలంటే ఇలాంటి ప్రచారాలు తప్పనిసరి. మరి ఛానల్ రేటింగును ఈ సినిమా ఎంతవరకూ పెంచుతుందనేది చూడాలి.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న ఆకాష్ పూరి "చోర్ బజార్".!




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆకాష్ పూరి హీరోగా గేహ్నా సిప్పి హీరోయిన్ గా "జార్జ్ రెడ్డి" దర్శకుడు జీవన్ రెడ్డి తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ "చోర్ బజార్". వినూత్న కాన్సెప్ట్ తో తెరకెక్కించిన ఈ చిత్రం రీసెంట్ గా ట్రైలర్ తో వచ్చి కూడా ఆకట్టుకుంది. మరి వచ్చే వారం రిలీజ్ కి సిద్ధంగా ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ లేటెస్ట్ గా అధికారిక ప్రకటన మరొకటి ఇచ్చారు. ఈ చిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకున్నట్టుగా తెలిపారు. మరి ఈ చిత్రానికి యూ / ఏ సర్టిఫికెట్ ని సెన్సార్ యూనిట్ వారు అందించారు. దీనితో ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అయ్యిపోయింది. ఇక ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించగా ఐ వి ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహించారు. అలాగే ఈ జూన్ 24న ఈ చిత్రాన్ని ప్రముఖ బ్యానర్ యూవీ క్రియేషన్స్ వారు రిలీజ్ చేస్తున్నారు.

# మేం నీతోనే ఉన్నాం.. సాయిపల్లవికి అండగా నిలిచిన ప్రకాష్ రాజ్




'విరాటపర్వం' మూవీ ప్రమోషన్ లో భాగంగా స్సాయిపల్లవి చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. ది కశ్మీర్ ఫైల్స్ కశ్మీర్ పండిట్ల హత్యలకు గో హత్యలకు లింక్ చేస్తూ నటి సాయి పల్లవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. సాయిపల్లవి చేసిన కామెంట్స్ పై హిందూ సంఘాలు భజరంగ్ దల్ నేతలు ఓ రేంజ్ లో ఫైర్ అయ్యారు. ఆమె బహిరంగ క్షమాపణలు చెప్పాలని.. లేకపోతే ఆమె నటించిన సినిమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా పెట్టారు. తాజాగా సాయి పల్లవికి నటుడు ప్రకాష్ రాజ్ నిలిచారు. హ్యూమానిటీ అన్నింటికంటే ముందు అని.. సాయిపల్లవి మేము నీతోనే ఉన్నామంటూ ఆయన మద్దతు ఇచ్చారు. సాయి పల్లవి ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ ప్రకాష్ రాజ్ పోస్ట్ పెట్టారు. అయితే నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ప్రకాష్ రాజ్ అండగా నిలవడం మంచిదేనని అంటుండగా.. మరి కొందరు నెగెటివ్ కామెంట్స్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు ఈ వివాదంపై సాయిపల్లవి కూడా క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను మాట్లాడిన చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారని క్షమాపణలు చెప్పింది. తనను రైటా? లెఫ్టా? అని అడిగితే తాను ఏది కాదు న్యూట్రల్ అని చెప్పానని తెలిపింది. హింస అనేది ఏ రూపంలో ఉన్నా కూడా తప్పే.. మతాల పేరిట చేసే హింస మహాపాపం అని చెప్పాలని అనుకున్నానని పేర్కొంది. ఇదే తన వ్యాఖ్యల వెనుక ఉద్దేశం అని.. కానీ కొందరు మూకదాడిని సమర్థిస్తున్నారని చెప్పింది. ఒక డాక్టర్ గా తనకు ఓ ప్రాణం విలువ తెలుసు అని.. అందరి ప్రాణాలు ఒక్కటేనంటూ ఈ ముద్దుగుమ్మ చెప్పుకొచ్చింది.

# సల్మాన్ తర్వాత మాఫియా లిస్ట్ లో కరణ్?



బాలీవుడ్ ని మాఫియాతో ముడిపెట్టకుండా చూడలేం. ముంబై పరిశ్రమకు దావూద్ తో పాటు చోటా షకీల్ అండ్ గ్యాంగ్స్ ఏనాడో టార్గెట్ చేశాయి. ఇండస్ట్రీ ప్రముఖులతో సత్సంబంధాలను మాఫియా కొనసాగించింది. అయితే దీనికి భిన్నంగా పంజాబీ డాన్ లు ఏకంగా కండల హీరో సల్మాన్ ఖాన్ ని టార్గెట్ చేశారు. కృష్ణ జింకల వేట సల్మాన్ ని ఇప్పటికీ వదిలి పెట్టడం లేదు. అతడు కోర్టుకు వెళ్లిన ప్రతిసారీ లారెన్స్ బిష్ణోయ్ అనే డాన్ నుంచి బెదిరింపులు ఎదుర్కొంటున్నాడు. ఇటీవల లారెన్స్ ముఠా బెదిరింపులతో సల్మాన్ కుటుంబానికి పోలీస్ కాపలా పెరిగింది. ఇది కేవలం సల్మాన్ వరకే పరిమితం కాలేదు. ఇప్పుడు ఇదే ముఠా లిస్ట్ లో ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ పేరు చేరింది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యుడు సిద్దేష్ కాంబ్లే అలియాస్ మహాకల్ బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ని దోపిడీ చేసేందుకు ప్లాన్ చేశారని పోలీసులు చెబుతున్నారు. ఈ గ్యాంగ్ లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తుల జాబితాలో కరణ్ కూడా ఉన్నారని పరిశోధకులకు తెలిపినట్లు పోలీసు అధికారి ఒకరు వెల్లడించారని జాతీయ మీడియా తెలిపింది. అయితే ఈ వాదనలు ఇంకా అధికారికంగా ధృవీకరించలేమని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు అన్నారని చెబుతున్నారు. కాంబ్లే పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులో అనుమానిత షూటర్ సంతోష్ జాదవ్ కు సన్నిహితుడు. హత్యలకు కుట్ర ఎలా పన్నాలో బాగా తెలిసిన వాడని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గతంలో జిల్లాలో నమోదైన కేసులో కాంబ్లే పూణె రూరల్ పోలీసుల కస్టడీలో ఉండగా.. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్... పంజాబ్ పోలీసులు .. ముంబై క్రైమ్ బ్రాంచ్ బృందాలు మూసేవాలా హత్య పైనా.. బాలీవుడ్ నటుడు సల్మాన్ కు వచ్చిన బెదిరింపు లేఖకు సంబంధించి అతనిని ప్రశ్నించాయి. ఖాన్ – అతని తండ్రి సలీం ఖాన్ కి బెదిరింపుల అనంతరం... ఈ నెల ప్రారంభంలో వాంగ్మూలాల్లో మూసేవాలా హత్య కుట్ర గురించి కాంబ్లే చాలా సమాచారాన్ని వెల్లడించాడు. సంతోష్ జాదవ్ .. నాగనాథ్ సూర్యవంశీ లు హత్య కుట్రలో పాల్గొన్నట్లు పేర్కొన్నాడు. అతను బిష్ణోయ్ గ్యాంగ్ భవిష్యత్ ప్రణాళికల గురించి కీలక సమాచారాన్ని అందించాడు. ఇందులో మూసేవాలా హత్య వెనుక కీలక ఆధారాలను కనుగొన్నట్టు పోలీస్ అధికారి తెలిపారు. కరణ్ జోహార్ ను బెదిరించి రూ.5 కోట్లు దోపిడీ చేయాలని ముఠా ప్లాన్ చేసిందని తెలిపారు. కాంబ్లే వెల్లడించిన వివరాల ప్రకారం.. కెనడాకు చెందిన గ్యాంగ్ స్టర్ గోల్డీ బ్రార్ సోదరుడు విక్రమ్ బ్రార్ ఈ ప్లాన్ ల గురించి ఇన్ స్టాగ్రామ్ .. సిగ్నల్ యాప్ లలో అతనితో చర్చించారు. కరణ్ తో పాటు.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో పాల్గొన్న ఒక మహిళ.. సిక్కు కమ్యూనిటీ పవిత్ర గ్రంథాన్ని అపవిత్రం చేసిన వైద్యుడు కూడా టార్గెట్ జాబితాలో ఉన్నారని అధికారి తెలిపారు. దర్యాప్తు సంస్థలు కాంబ్లే వాదనలను ఇప్పటికీ ధృవీకరిస్తున్నాయని ఆయన తెలిపారని జాతీయ మీడియాలు కథనాల్ని వెలువరించడం సంచలనమైంది.

# ఇది మీరిచ్చిన సక్సెస్ నాన్నా: మహేశ్ బాబు



కృష్ణ అంటే మహేశ్ బాబుకి ఎంత ప్రేమనో .. ఎంత ప్రాణమో ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ఆయా సందర్భాల్లో తండ్రి గురించిన ప్రస్తావనను మహేశ్ బాబు తీసుకుని వస్తూనే ఉంటాడు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ తమ కోసం ఆయన ఎలా సమయాన్ని కేటాయించేవారనేది చెబుతూనే ఉంటాడు. తన చిన్నప్పుడు తనని షూటింగులకు తీసుకుని వెళ్లింది .. ఒక హీరో కొడుకుగా అక్కడ తన జరిగిన మర్యాదలను గుర్తుచేసుకుంటూనే ఉంటాడు. ఇక తన సినిమాల విషయంలో తన తండ్రి అభిప్రాయం నిజమవుతూ ఉంటుందని గర్వంగా చెబుతుంటాడు. ఇక కృష్ణ కూడా మహేశ్ బాబు కెరియర్ పట్ల పూర్తి సంతృప్తికరంగా ఉన్నారు. తన ఆరోగ్యం విషయంలో మహేశ్ బాబు శ్రద్ధ తీసుకుంటూ సరైన కథలను ఎంచుకుంటూ వెళుతుండటం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. అలా తండ్రీకొడుకుల అనుబంధానికి ఇద్దరూ కూడా నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటారు .. అసలైన నిర్వచనంలా అనిపిస్తూ ఉంటారు. ఈ రోజున 'ఫాదర్స్ డే' కావడంతో తన తండ్రిపై తనకి గల ప్రేమానురాగాలను మహేశ్ బాబు మరోసారి చాటుకున్నాడు. "ఒక తండ్రి ఎలా ఉండాలనేదానికి మీరు ఉదాహరణగా నిలిచారు. ఈ రోజున నేను ఈ స్థాయికి రావడమనేది మీరు లేకుండా ఎలా సాధ్యమవుతుంది?" అంటూ ట్విట్టర్ లో రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో ఉన్న మహేశ్ బాబు ఫాదర్స్ డే రోజున తన తండ్రి పట్ల తనకిగల ప్రేమాభిమానాలను వ్యక్తం చేశాడు. ఆయన కారణంగానే తాను ఈ రోజున ఈ స్థాయికి వచ్చానంటూ ఒక తండ్రి గర్వపడేలా రాసుకొచ్చాడు. తండ్రిని ఎంతగా ప్రేమించాలనే విషయాన్ని తన కుమారుడైన గౌతమ్ కి అర్థమయ్యేలా .. తానే స్ఫూర్తిగా నిలిచేలా చేశాడు. ఇక ఇటీవలే 'సర్కారువారి పాట' సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని వచ్చిన మహేశ్ బాబు ఆ తరువాత సినిమాను త్రివిక్రమ్ తో చేయనున్నాడు. ప్రస్తుతం అందుకు సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. త్రివిక్రమ్ తో మహేశ్ చేస్తున్న మూడో సినిమా ఇది. విభిన్నమైన కథాకథనాలతో ఈ సినిమా రూపొందనున్నట్టు తెలుస్తోంది. వచ్చేనెలలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని చెబుతున్నారు.

# అరుదైన ఫీట్..సౌత్ నుంచి వరుస ఇండస్ట్రీ హిట్స్ పర్వం.!




మాములుగా పలు భారీ సినిమాలు వస్తున్నాయి అంటే వాటి ఫలితాన్ని ఆధారంగా హిట్ స్టేటస్ నుంచి బ్లాక్ బస్టర్ ఇండస్ట్రీ హిట్ వరకు అనౌన్స్ చేయడం జరుగుతుంది. మరి అలా ఈ ఒక్క ఏడాదిలోనే మన సౌత్ ఇండియన్ సినిమా దగ్గర భారీ సినిమాలు రికార్డు వసూళ్లను కొల్లగొట్టి పాన్ ఇండియా లెవెల్లో సెన్సేషన్ ని రేపగా తెలుగు, తమిళ్ మరియు కన్నడ భాషల్లో వరుసగా గడిచిన మూడు నెలల్లో మూడు ఇండస్ట్రీ హిట్స్ నమోదు అవ్వడం ఆసక్తిగా మారింది. మొదటగా మార్చ్ లో రిలీజ్ అయ్యిన మోస్ట్ అవైటెడ్ భారీ చిత్రం "రౌద్రం రణం రుధిరం" రిలీజ్ అయ్యి మన తెలుగు స్టేట్స్ లో నెవర్ బిఫోర్ మార్జిన్ తో రికార్డు వసూళ్లు కొల్లగొట్టి ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక దీని తర్వాత పాన్ ఇండియా లెవెల్లో అంతే అంచనాలుతో వచ్చి ఈ సినిమాతో సమాన వసూళ్లను అందుకున్న కన్నడ చిత్రం "కేజీయఫ్ చాప్టర్ 2" కూడా సెన్సేషనల్ హిట్ అయ్యి కన్నడలో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఫైనల్ గా లేటెస్ట్ గా వచ్చిన చిత్రం "విక్రమ్" తమిళ నాట ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ గా అవతరించింది. అక్కడ ఇప్పటి వరకు ఇండస్ట్రీ హిట్ గా ఉన్న బాహుబలి 2 ని కమల్ మరియు లోకేష్ కనగ్ రాజ్ ల కాంబో బ్రేక్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. దీనితో వరుసగా ఇంత తక్కువ గ్యాప్ లో ఒక్కో సౌత్ ఇండస్ట్రీలో ఒక్కో ఇండస్ట్రీ హిట్ నమోదు అవ్వడం ఒక అరుదైన ఫీట్ అని చెప్పాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY · SNEHA CLUB · SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989